STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక



సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 77 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 1 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |


# 2026లో రెట్టింపు అభివృద్ధి

## 2025 ఏడాది విధ్వంసం నుంచి వికాసం వైపు గొప్ప మలుపు

**డబుల్ డిజిట్ వృద్ధి, గూగుల్ వంటి పెట్టుబడులు సాధించాం**

**2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తామని హామీ**

**ప్రజల సహకారంతోనే ఈ ప్రగతి సాధ్యమైందని కృతజ్ఞతలు**

**ప్రజలకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు**



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, రాబోయే ఏడాదిలో ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం పనితీరును సమీక్షిస్తూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. "2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు" అని ఆయన అభివర్ణించారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్ డిజిట్ వృద్ధి

మిగతా 5 లో

## 'ఏ ఫర్ ఆంధ్రా'

**మనీకంట్రోల్ ఇదే చెబుతోంది: మంత్రి నారా లోకేశ్**



- మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల
- ఏ-జడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు
- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్

5

## కొత్త సంవత్సరంలో కేబినెట్ భేటీ

**జనవరి 8న మంత్రివర్గ సమావేశం**

**కీలక అంశాలపై చర్చించే అవకాశం**




# మారాలి మనం మారాలి గమనం

**కొత్త ఏడాదిలో సరికొత్త లక్ష్యాలతో ముందుకెళ్దాం!**

- మనసు మార్చుకుందాం.. మనిషిగా గెలుద్దాం
- కొత్త జీవితానికి శ్రీకారం చుడదాం
- నిన్నటి పాఠం.. నేటి ఆచరణ.. రేపటి విజయం
- చెడు అలవాట్లకు గుడ్ బై చెబుదాం
- ఒత్తిడి లేని జీవితం.. ఆనందాలకే అంకితం

కాలచక్రం గిర్రున తిరిగింది. మరో కొత్త మజిలీకి చేరుకున్నది. 2025 జ్ఞాపకాలను వెనక్కి నెడుతూ.. సరికొత్త ఆశలతో '2026' మన ముంగిట నిలిచింది. అయితే కేవలం క్యాలెండర్ మారితే సరిపోదు.. మన క్యారెక్టర్, మన ఆలోచనా విధానం కూడా మారాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2026లో విజయం సాధించడానికి కొన్ని విషయాలనుతప్పక పాటించాల్సి ఉంటుంది.

వివరాలు 2లో

## బైబై 2025.. వెల్‌కమ్ 2026

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల

2



# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్‌పై దుష్ప్రచారం చేస్తూ తప్పదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



**హైదరాబాద్, డిసెంబర్ 31:** రాష్ట్రంలో ఎరువుల సరఫ రాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతుల లో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూ రియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలి పారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు.

మిగతా 2 లో



## చంద్రబాబుపై నమోదయిన కేసుల వివరాలు ఇవ్వండి

**హైకోర్టులో ఎమ్మార్పీఎస్ నేత పిటిషన్**

**అమరావతి :** ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిపై నమోదైన కేసుల రికార్డులకు సంబంధించి తీర్పు ప్రతులను ఇవ్వాలంటూ ఏసీబీ ప్రత్యేక కోర్టును ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సువర్ణ రాజు ఇటీవల ఆశ్రయించారు. వీటిని

మిగతా 5 లో



## హ్యాపీ న్యూఇయర్

- ఐపీఎస్‌లతో సీఎం న్యూ ఇయర్ సందడి
- బేగంపేట క్లబ్‌లో ఘనంగా వేడుకలు
- అధికారులు, వారి కుటుంబ సభ్యులకు సీఎం శుభాకాంక్షలు



## సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవ దహనం

ఆరుగురు మహిళలకు జీవితఖైదు

2

**జాత్యహంకారం సమాజానికి పట్టిన**

## అంటువ్యాధి



- ఎంజెల్ చక్మ హత్యపై కేటీఆర్ ఆవేదన

## కాంగ్రెస్ ముక్త్ భారత్ కోసం కృషి




- మా తదుపరి లక్ష్యం తెలంగాణయే
- కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్

.. వివరాలు 3లో

## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ



2



# యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

## హైదరాబాద్, ఖమ్మంలో కేసులు నమోదు

**హైదరాబాద్, డిసెంబర్ 31:** యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కల్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

# ఇంటర్ మ్యాథ్స్‌లో ఇంటర్నల్స్

## వచ్చే ఏడాది నుంచి అమలుకు బోర్డు కసరత్తు

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఇంటర్మీడియెట్ మ్యాథమెటిక్స్ పరీక్షల విధానం, సిలబస్‌లో ఇంటర్ బోర్డు భారీ మార్పులు చేస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'కొత్త లెక్క'లను అమలు చేయబోతోంది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఇది మారనుంది. సీబీఎస్ఈ తరహాలో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి థియరీ పరీక్షను 60 మార్కులకు కుదించనున్నారు. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్'కు కేటాయించనున్నారు. అంటే కాలేజీల చేతిలో ఈ 15 మార్కులు ఉండ నున్నాయి. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్‌లో మార్కులు వేస్తారు. దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్‌ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు. కామర్స్ బ్యాక్ గ్రౌండ్ ఉండే ఎంఈసీ వాళ్లకు వారి సబ్జెక్టులకు ఉపయోగపడేలా మ్యాథ్స్ సిలబస్ ను రూపొందించనున్నారు. అలాగే, పరీక్షల విధానంతో పాటు సిలబస్‌లోనూ మార్పులు జరగనున్నాయి. ప్రస్తుతం మ్యాథ్స్ బీలోనే ఎక్కువ మంది ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు.. మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్

## పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్లు విడుదల

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల కోసం 713 కోట్ల రూపాయలు విడుదల చేసింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన బిల్లుల విడుదలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ ద్వారా బుధవారం 713 కోట్ల రూపాయల బిల్లులు విడుదల అయ్యాయి. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. జూన్ నెలాఖరులో183 కోట్ల రూపాయలు విడుదల చేసింది. ఆగస్టు నుంచి ప్రతినెల కనీసం 700 కోట్ల రూపాయల చొప్పున విడుదల చేస్తోంది. విడుదలైన బిల్లుల్లో గ్రాట్యూటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్, అడ్వాన్స్‌లు ఉన్నాయి.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సజీవదహనం

## ఆరుగురు మహిళలకు జీవితఖైదు



**జగిత్యాల, డిసెంబర్ 31:** ఓ సాఫ్ట్‌వేర్ సజీవదహనం కేసులో జగిత్యాల జిల్లా న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఆరుగురు మహిళలకు జీవిత ఖైదుతో పాటు పదివేల చొప్పున జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే...హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరు రాచర్ల పవన్‌కుమార్(38) సజీవదహనం కేసులో జగిత్యాల జిల్లా న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. మృతుడి భార్యతో పాటు మరో ఐదుగురు మహిళలకు జీవితఖైదు విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాలకు చెందిన విజయ్.. కొండగట్టుకు దాదాపు 1.5 కిలోమీటర్ల దూరంలో మంజునాథ ఆలయాన్ని, దాని పక్కనే కుటీరాన్ని నిర్మించుకున్నారు. విజయ్ తమ్ముడు జగన్ అనారోగ్యంతో మృతి చెందారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బావ పవన్‌కుమార్, భార్య కృష్ణవేణితో కలిసి 2020 అక్టోబరు 28న రాత్రి మంజునాథ ఆలయానికి చేరుకున్నారు. పవన్‌కుమార్ చేతబడి చేయించి తన భర్తను చంపించాడనే అనుమానంతో అక్కడే ఉన్న జగన్ భార్య సుమలత బంధువులతో కలిసి అతన్ని కుటీరంలోని ఓ గదిలో బంధించింది. అందరూ కలిసి.. పవన్ ఒంటిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. పోలీసులు వచ్చి గది తాళం తీసే సరికే పవన్‌కుమార్ పూర్తిగా దహనమయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. పవన్ కుమార్ భార్య కృష్ణవేణితో పాటు మరో ఐదుగురి మహిళలను నిందితులుగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జగిత్యాల మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్.నారాయణ ఆరుగురు మహిళలకు జీవిత ఖైదు, రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు.

# మారాలి మనం.. మారాలి గమనం

- కొత్త ఏడాదిలో లక్ష్యాలతో ముందుకెళ్దాం!
- మనసు మార్చుకుందాం.. మనిషిగా గెలుద్దాం
- కొత్త జీవితానికి శ్రీకారం చుడదాం
- నిన్నటి పాఠం.. నేటి ఆచరణ.. రేపటి విజయం
- చెడు అలవాట్లకు గుడ్ బై చెబుదాం
- ఒత్తిడి లేని జీవితం.. ఆనందాలకే అంకితం




## వెల్కమ్ 2026

**హైదరాబాద్, డిసెంబర్ 31:** కాలచక్రం గిర్రున తిరిగింది. మరో కొత్త మజిలీకి చేరుకున్నది. 2025 జ్ఞాపకాలను వెనక్కి నెడుతూ.. సరికొత్త ఆశలతో '2026' మన ముంగిట నిలిచింది. అయితే కేవలం క్యాలెండర్ మారితే సరిపోదు.. మన క్యారెక్టర్, మన ఆలోచనా విధానం కూడా మారాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో 2026లో విజయం సాధించడానికి కొన్ని విషయాలనుతప్పక పాటించాల్సి ఉంటుంది.

### గతానికి వీడ్కోలు.. చెడు అలవాట్లకు చరమగీతం

కొత్త ఇల్లు కట్టుకునే ముందు పాత సామాను క్లీన్ చేసినట్టే, కొత్త సంవత్సరంలో అడుగుపెట్టే ముందు కొన్నింటిని వదిలించుకోవాలి. 'రేపు చేద్దాం' అనే వాయిదా పద్ధతిని వదిలేద్దాం. జరగని దాని గురించి భయపడుతూ కూర్చోవడం కంటే, జరుగుతున్న పనిపై దృష్టి పెడదాం. ఫోన్లు, సోషల్ మీడియాకు బానిసలవడం మానేసి, నిజమైన మనుషులతో గడుపుదాం.

### 2026 హెల్త్ మంత్ర

డబ్బు ఎంత ఉన్నా, ఆరోగ్యం లేకపోతే అది వృథానే. ఇందుకోసం మన శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుందాం. రోజుకు కనీసం 30 నిమిషాల నడక లేదా వ్యాయామం తప్పనిసరి చేసుకుందాం. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమే. రోజుకు 10 నిమిషాల ధ్యానం ఒత్తిడిని మాయం చేస్తుంది.

### సక్సెస్ సీక్రెట్: 'అప్ గ్రేడ్' అవ్వాల్సిందే!

ప్రపంచం వేగంగా మారుతోంది. పాత పద్ధతులతో కొత్త విజయాలను సాధించలేం. మన రంగానికి సంబంధించిన ఒక కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడం ద్వారా మన విలువను పెచుకుందాం. ఖర్చులను తగ్గించుకుని, పొదుపును పెంచుకోవడం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధిద్దాం.

### అనుబంధాలే ఆస్తి

కెరీర్ పరుగులో పడి కుటుంబాన్ని, స్నేహితులను మర్చిపోవద్దు. వారితో గడిపే సమయమే మనకు నిజమైన రీఛార్జ్. ద్వేషం, కోపం వంటి భావోద్వేగాలను వదిలేసి, క్షమించే గుణాన్ని అలవర్చుకుంటే మనశ్శాంతి మన సొంతమవుతుంది.

### అద్భుతంగా తీర్చిదిద్దుకుందాం..

2026 కేవలం ఒక సంఖ్య కాదు.. అది ఒక అవకాశం. "గడిచిన కాలాన్ని మార్చలేం.. కానీ రాబోయే కాలాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోగలం." అందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ.. వెల్కమ్ 2026..

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డిఏపీ, కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ, రిటైల్ షాప్‌కు గానీ వచ్చే



ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏూప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.



# హ్యాపీ న్యూఇయర్

## ఐఏఎస్‌లతో సీఎం న్యూ ఇయర్ సందడి

## బేగంపేట క్లబ్‌లో ఘనంగా వేడుకలు

**హైదరాబాద్, డిసెంబర్ 31 :** నూతన సంవత్సరాగమనాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని బేగంపేట ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్‌లో మంగళవారం రాత్రి వేడుకలు అంబరాన్నంటాయి. ఈ ఆనందోత్సాహాల నడుమ జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. నిత్యం పాలనాపరమైన బిజీ షెడ్యూల్స్‌తో గడిపే ఐఏఎస్ అధికారులు, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒకే వేదికపైకి చేరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం.. సీనియర్ అధికారులు, అసోసియేషన్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఏడాది రాష్ట్ర అభివృద్ధిలో అధికారులు మరింత క్రియాశీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. క్లబ్ ప్రాంగణమంతా పరస్పర శుభాకాంక్షలు, కరచాలనాలతో పండుగ వాతావరణం నెలకొంది.

# హైదరాబాద్ నగరాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యం

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్



**హైదరాబాద్, డిసెంబర్ 31:** పరిశుభ్రతలో హైదరాబాద్ మహానగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో పనిచేయనున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తెలిపారు. 2025 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు పరిధి విస్తరించిన క్రమంలో 300 వార్డుల నుంచి రోజుకు 9 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు. చెత్త నిర్వహణకు కొత్త డంపింగ్ యార్డుల కోసం భూసేకరణ చేస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పారిశుద్ధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగిస్తామని వివరించారు. గ్రేటర్‌లో పారిశుద్ధ్యం సహా వివిధ అభివృద్ధి పనులు, పరిపాలన అంశాలపై సమగ్ర వివరాలు వెల్లడించిన ఆర్వీ కర్ణన్.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. అందులో లక్ష మంది.. కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నట్టు గుర్తించామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్ను నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్ లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని, హెచ్ సీటీ ప్రాజెక్టు కింద చేపట్టిన 32 ప్రాజెక్టులకు త్వరలోనే ప్రారంభిస్తామని ఆర్వీ కర్ణన్ ప్రకటించారు.

# పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్‌పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రానికి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.



# జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి



- ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కేటీఆర్ ఆవేదన

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ, అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు, హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుంద నడానికి ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

## కాంగ్రెస్ విధానాలతో నేతన్నలకు అన్యాయం

**బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**సిరిసిల్ల:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నేత కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల అపారెల్ పార్క్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అపారెల్ పార్క్‌లో తమ హయాంలో వచ్చిన రెండు పరిశ్రమలు మినహా ఇప్పటివరకు కొత్తగా ఒక్కటీ రాలేదని చెప్పారు. 25 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తాము పార్క్ ఏర్పాటు చేశామని కేటీఆర్ చెప్పారు. సంక్రాంతి లోపు వర్కర్ టూ ఓనర్ పథకం లబ్ధిదారులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే 10 వేల మందితో నిరసన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మా ప్రభుత్వం ఉన్నప్పుడు కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నామని, రూ.400 కోట్లతో అపారెల్ పార్క్ ఏర్పాటు చేసిది తామేనని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని కేటీఆర్ విమర్శించారు.

# కాంగ్రెస్ ముక్త్ భారత్ కోసం కృషి

- మా తదుపరి లక్ష్యం తెలంగాణయే
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, డిసెంబర్ 31:** బెంగాల్, తమిళనాడు ఎన్నికల తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపైనే దృష్టి సారించబోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ గెలుపుతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' లక్ష్యాన్ని సంపూర్ణం చేస్తామన్నారు. ఈరోజు కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలతో కమ్యూనిస్టు కంచుకోట కేరళ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిందని గుర్తు చేశారు. బెంగాల్‌లో బీజేపీ కార్యకర్తల ఇళ్లను ధ్వంసం చేస్తున్నా, మహిళా మోర్చా కార్యకర్తలపై అత్యాచారం చేసినా వెనకంజ వేయకుండా అక్కడి ప్రభుత్వంపై బీజేపీ పోరాటం చేస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బెంగాల్ ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టిస్తున్నారని చెప్పారు. హైకమాండ్ దృష్టి అంతా తెలంగాణపైనే ఉందని.. త్వరలో కేంద్రీకృతం చేయబోతోందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడాన్ని ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.




# ఆగని యూరియా కష్టాలు

**చల్లటి చలిలో క్యూలైన్లు**

**వరంగల్, డిసెంబర్ 31:** యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో నిరంతరం నిల్వ చేసే బఫర్ స్టాక్ 3.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండేది. కానీ యూరియా సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం చావు తెలివితేటలను ప్రదర్శించింది. యూరియా నిల్వలను బస్తాల లెక్కలో 47,68,000 బస్తాలు ఉన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. అంటే అంతా కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అవుతుంది. ఈ లెక్కన రాష్ట్రంలో 12,700 గ్రామాలకు గానూ ఒక్కో గ్రామానికి అందుబాటులో ఉన్నది 376 యూరియా బస్తాలు మాత్రమే. ఇంతలా యూరియా కొరత ఉండటం కారణంగా రైతులు చలికి వణుకుతూ రైతు వేదికలు, సహకర సంఘాల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి వచ్చింది.



# కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

**డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు**

**హైదరాబాద్, డిసెంబర్ 31:** ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోనే రవి ఆఫీస్ నడిపినట్లు కస్టడీ రిపోర్టులో పోలీసులు స్పష్టం చేశారు. దాదాపు 12 రోజుల కస్టడీ అనంతరం మంగళవారం అతడిని జైలుకు పోలీసులు తరలించారు. ఈ కస్టడీలో ఐ బొమ్మ రవి కీలక అంశాలు వెల్లడించారు. వాటిని తమ కస్టడీ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను కోర్టుకు పోలీసులు అందజేశారు. ఈ మొత్తంలో దాదాపు రూ. 10 కోట్లు విలాసవంతంగా గడపడానికి ఖర్చు చేశాడు. హై÷ పబ్‌లు, ÷వ్ స్టార్ హోటళ్లలోనే బస చేయడం ద్వారా లగ్జరీ లైఫ్ ఎంజాయి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. ప్రస్తుతం రవి అకౌంట్‌లో రూ. 3 కోట్ల నగదును పోలీసులు ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే.



# సంక్రాంతికి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు

**సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్, డిసెంబర్ 31:** సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్‌ఉవిజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు. డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, పండుగకు ముందు మూడు రోజులు, తర్వాత మూడు రోజులు అన్ని శాఖలు అలెర్ట్‌గా ఉండాలని, ఈ సమయంలో హెవీ వెహికల్స్ రహదారులపై అనుమతించవద్దని సూచించారు. హైదరాబాద్‌ఉవిజయవాడ మార్గంలో ఎల్బీనగర్, హయత్‌నగర్, వనస్థలిపురం, రామోజీ ఫిల్మ్ సిటీ పరిసరాల్లో ట్రాఫిక్ ఆగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగకుండా సజావుగా వెళ్లేలా చర్యలు తీసుకుంటామని, ఈ మేరకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాసినట్లు తెలిపారు. అవసరమైతే స్వయంగా వెళ్లి కలుస్తానన్నారు. 108 అంబులెన్సులు, మెడికల్ టీంలు, రెవెన్యూ, పోలీసు, ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్‌ఏఐ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సంక్రాంతికి ట్రాఫిక్ ఫ్రీ రోడ్లే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**మానకొండూరులో కవిత నిరసన ప్రదర్శన**



**కరీంనగర్, డిసెంబర్ 31:** తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, పింఛను, 250 గజాల స్థలం ఇస్తామని హామీలు ఇచ్చి నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలో ఆమె నిరసన ప్రదర్శన చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులకు నివాస స్థలాలు ఇచ్చేవరకు తమ పోరాటం ఆగదని కవిత తెలిపారు. పార్టీ నుంచి బయటకు వచ్చిత తర్వాత కవిత మరింత దూకుడు పెంచారు. ప్రజల్లో తిరగాలని, వారి సమస్యలు తెలుసుకోవాలని నిర్ణయించారు. అందుకే 'జనం బాట' పేరుతో పర్యటన ప్రారంభించి పలు జిల్లాలో పర్యటిస్తున్నారు. అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో తిరుగుతూ రైతులు, మహిళలు, యువతతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు కవితపై బీఆర్ఎస్ పార్టీ నేతల విమర్శలు కూడా కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా కవిత కొత్త పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై కవిత స్పష్టమైన ప్రకటన చేయలేదు. మొత్తానికి 2025 సంవత్సరంలో బీఆర్ఎస్‌కు కవిత పెద్ద షాక్ ఇచ్చిందనే చెప్పుకోవచ్చు.

# తెలంగాణ పర్యాటక రంగానికి మహర్దశ




**హైదరాబాద్, డిసెంబర్ 31 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయిలో వేగంగా ముందుకెళ్తోందని పర్యాటక శాఖ వెల్లడించింది. 2025లో టూరిజం కాంక్లేవ్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా మొత్తం ₹22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదిరి, సుమారు 90 వేల ఉద్యోగాల సృష్టికి బాటలు వేసినట్లు తెలిపింది. తెలంగాణ టూరిజం పాలసీ 2025ఉ2030 అమలుతో ఎకో, మెడికల్, హెరిటేజ్, స్పిరిచువల్, వెడ్డింగ్, స్పోర్ట్స్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి జరుగుతోందని పేర్కొంది. 123 మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో ఇప్పటికే 78 పూర్తయ్యాయని, కేంద్ర పథకాల కింద రూ.275 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని వెల్లడించింది. ప్రపంచ సుందరి పోటీల నిర్వహణతో హైదరాబాద్‌కు గ్లోబల్ గుర్తింపు లభించగా, బతుకమ్మ వేడుకల ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించామని తెలిపింది. పర్యాటకుల భద్రత కోసం ప్రారంభించిన టూరిస్ట్ పోలీస్ వ్యవస్థ మంచి ఫలితాలు ఇస్తోందని పేర్కొంది. 2026లో హెలీ టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్లు, మెడికల్ టూరిజం హబ్‌గా హైదరాబాద్ అభివృద్ధి, అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, డ్రోన్ షోలతో తెలంగాణను ప్రపంచ పర్యాటక పటంలో అగ్రస్థానంలో నిలపడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పర్యాటక శాఖ స్పష్టం చేసింది.



సంపాదకీయం

# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు!

మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా.. మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది. సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు 2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్లు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.



# హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

## అస్సాం సీఎం హిమాంత బిశ్వశర్మ పిలుపు



**గౌహతి, డిసెంబర్ 31:** జనాభా పెరుగుదలకు యువత ఆలోచన చేయాలని అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత హిమాంత బిశ్వశర్మ సంతానం మరోసారి కామెంట్స్ చేశారు. అస్సాంలోని హిందూ జంటలు ఒక్క సంతానంతో ఆపవద్దని, కనీసం ఇద్దరినైనా కనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల జననాల రేటు ఆందోళనకర రీతిలో తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ డామినేట్ ఏరియాలతో పోల్చి చూస్తే ఇతర ప్రాంతాల్లో జననాల రేటు తక్కువగా ఉన్నదని అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన.. మైనారిటీ డామినేటెడ్ ఏరియాల్లో జననాల నిష్పత్తి ఎక్కువగా ఉన్నదని అస్సాం సీఎం చెప్పారు. అదే సమయంలో హిందువుల్లో జననాల రేటు వేగంగా తగ్గిపోతోందని అన్నారు. అందుకే పిల్లలను కనడం ఒక్కరితో ఆపవద్దని హిందూ జంటలను కోరారు. కనీసం ఇద్దరినీ కనాలని, వీలైతే ముగ్గురిని కన్నా మంచిదేనని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో మైనారిటీలు ఏడు, ఎనిమిది మంది పిల్లలను కనడం ఆపేయాలని సూచించారు.




# కాశ్మీర్ కనువిందు

**శ్రీనగర్, డిసెంబర్ 31:** జమ్ముకశ్మీర్‌లోని కశ్మీర్ లోయలో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెద జల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అద్భుతంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర దృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు దృశ్యాలను సోషల్ మీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

# 2025 సంవత్సరానికి శుభం కార్డు

## లాభాల్లో ముగిసిన సూచీలు

**ముంబై, డిసెంబర్ 31 :** నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయిట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజుంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరోవైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ ్ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.



# సిందూర్‌తో దెబ్బతీసినా వెనక్కి తగ్గం: లష్కరే నేత



**లాహోర్, డిసెంబర్ 31:** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, పాక్ సైన్యంపై విరుచుకుపడింది. పీఓకే, పాకిస్తాన్‌లోని ఇతర భాగాల్లోని లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలు, వాటి ప్రధాన కార్యాలయాలపై వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో వందలాది మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, భారత్ తమ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేసిందని లష్కరేతోయిబా(ఎల్ఈటీ) అగ్రనాయకుడు అంగీకరిం చాడు. అయినప్పటికీ, భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరింపులకు పాల్పడ్డాడు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ సహాయకుడు, ఆ సంస్థ డిప్యూటీ చీఫ్, పహల్గామ్ దాడి సూత్రధారి అయిన సైఫుల్లా కసూరి భారత దాడులను ఒప్పుకున్నారు. పాక్‌లో జరిగిన ఒక బహిరంగ కార్యక్రమంలో కసూరీ ఈ వ్యాఖ్యలు చేశాడు. విద్వేషపూరిత ప్రసంగంలో.. 'మేము మా కాశ్మీర్ మిషన్ నుంచి ఎప్పటికీ వెనక్కి తగ్గము' అంటూ వ్యాఖ్యలు చేశారు. కాశ్మీర్, అమృతసర్, హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, జునాగఢ్, మునావదర్‌లోని కొన్ని ప్రాంతాలు, హైదరాబాద్ దక్కన్, బెంగాల్ వంటి పాకిస్తాన్ ప్రాంతాలను తీసుకున్నారని అన్నాడు.





# లడ్డూప్రసాదాల విక్రయంలో రికార్డు

**తిరుమల, డిసెంబర్ 31:** తిరుమలలో ఈ ఏడాది శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు చరిత్రలో నిలిచిపోయే రికార్డును సృష్టించాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2025వ సంవత్సరంలో మొత్తం 13 కోట్ల 52 లక్షల లడ్డూలు విక్రయించి సరికొత్త మైలురాయిని అందుకున్నట్లు టిటిడి తెలిపింది. గత ఏడాది 12 కోట్ల 15 లక్షలు మాత్రమే ఉండగా, ఈ ఏడాది 13 కోట్లు దాటింది. గతేడాది కంటే ఈ ఏడాది సుమారు కోటి 37 లక్షల లడ్డూల విక్రయాలు అదనంగా విక్రయించడం జరిగినట్లు టిటిడి తెలిపింది. కాగా డిసెంబర్ 28వ 2025న ఒక్కరోజే అత్యధికంగా 5 లక్షల 12 వేల లడ్డూలు విక్రయించినట్టు టిటిడి వెల్లడించింది. ఇది ఇప్పటివరకు నమోదైన అత్యధిక సింగిల్ డే లడ్డూ విక్రయాలుగా నిలిచింది.

# అసలు దుర్యోధన, దుశ్శాసన మమతాయే

## మండిపడ్డ బీజేపీ నేత సంబిత్ పాత్ర


**కోల్‌కతా, డిసెంబర్ 31 :** కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది అమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు. బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారం తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. ఫెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.



# 2026లో రెట్టింపు అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. అదేవిధంగా 'మొంథా' తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు సకాలంలో సహాయం అందించినట్లు గుర్తుచేశారు. ఈ విజయాల వెనుక నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. అయితే, వీటన్నింటికన్నా ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, సహకారమే ఈ ప్రగతికి అసలైన చోదక శక్తి అని చంద్రబాబు అన్నారు. 2026లో పాలనలో వేగాన్ని పెంచి "హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ" లక్ష్యాన్ని చేరుకోవడంలో మరిన్ని అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ స్ఫూర్తితో నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటూ, ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు.



## కొత్త సంవత్సరంలో కేబినేట్ భేటీ

కొత్త సంవత్సరంలో ఏపీ మంత్రి మండలి సమావేశం జనవరి 8న జరుగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఆయా శాఖలు తమ ప్రతిపాదనలను జనవరి 6వ తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు సమర్పించాలని మెమో జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ప్రతిపాదనలు అందజేయాలని అధికారులకు సూచించారు. కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, శాఖల నుంచి వచ్చే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గత సమావేశాల్లో అమలు చేసిన పథకాలపై సమీక్ష, భవిష్యత్ పెట్టుబడుల ప్రణాళికలు, ప్రధాన సదుపాయాల అభివృద్ధి, విద్యా, రోడ్లు, రవాణా, పెట్టుబడుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విభాగాల ప్రతిపాదనల ఆధారంగా కేబినెట్ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. కొత్త ప్రాజెక్టుల అనుమతులు, కీలక పదవుల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# 'ఏ ఫర్ ఆంధ్రా'

**మనీకంట్రోల్' ఇదే చెబుతోంది: మంత్రి నారా లోకేశ్**

**మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల**

**ఏ-జడ్ లిస్ట్‌లో 'ఏ' ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు**

**ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్**

**రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన '2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్'లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై 'ఏ టు జడ్' (A-Z) పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా 'ఏ' (A) అక్షరంతో మొదలవ్వగా.. దానికి 'ఏ ఫర్ ఆంధ్రా' (A for Andhra) అని నామకరణం చేయడం విశేషం. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. "2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గా (India-s new tech darling) ఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది" అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొంది. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.



# రాష్ట్రంలో 3 మున్సిపాల్టీల గ్రేడ్‌ల పెంపు

మొదటి పేజీ తరువాయి

పెంచారు. గ్రేడ్-1లో ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్‌కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. 2022 నుంచి మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలు సంతృప్తికరంగా ఉండటంతో హోదా పెంచాలని నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్-1కు పెంచుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మున్సిపాలిటీకి 2021 నుంచి వచ్చిన ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని హోదా పెంపు నిర్ణయం తీసుకున్నారు. హోదాల పెంపు ఇవాళ్టి నుంచే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# చంద్రబాబుపై నమోదయిన కేసుల వివరాలు ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

ఇచ్చేందుకు సదరు కోర్టు నిరాకరించింది. ఏసీబీ ప్రత్యేక కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో సువర్ణరాజు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు సమర్పించాలంటూ ఏపీ సీఐడీని కోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను వారం రోజులకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వం.. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిపై స్కిల్ డెవలప్‌మెంట్, ÷బైర్ నెట్ కేసులు నమోదు చేసింది. ÷బైర్ నెట్ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు ఇటవల కొట్టివేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసును సైతం సీఐడీ మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్ అంటూ నోటీసు జారీ చేసింది. దాంతో ఈ కేసుల మూసివేతకు సంబంధించిన కోర్టు రికార్డులు, తీర్పు ప్రతులను తనకు అందించాలంటూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందవ సువర్ణరాజు ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. ఆయన పిటిషన్‌ను ఏసీబీ ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. దాంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

# బనకచర్లపై అభ్యంరతాలు ఎందుకు?



మొదటి పేజీ తరువాయి

చేయడం కేసీఆర్‌కు అలవాటన్నారు. ఆయన నాకంటే జూనియర్. కేసీఆర్ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల అవినీతిపై విచారణ జరుగుతోంది. తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలను కేసీఆర్, జగన్ పరిష్కారం కానివ్వలేదని అన్నారు. కలసి నడుద్దామని చెప్పిన వారే ఇప్పుడు కయ్యాలకు కాలుదువ్వుతున్నారని మండిపడ్డారు. వృధా జలాల విషయంలో ఎపికే హక్కులు ఉంటాయని అన్నారు. ఇదిలావుంటే ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. అవమానాలు ఎదురైనా కూటమి కొనసాగుతుందని బుచ్చయ్య చౌదరిఅన్నారు. ముందుచూపు గల సీఎం చంద్రబాబు నాయకత్వాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అర్థం చేసుకున్నారని చెప్పారు. సినీ పరిశ్రమకు చెందిన వాళ్లతో ఆయన్ను రెచ్చగొట్టాలని వైకాపా చూస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదు. జగన్ నియంత. తెలుగు యూనివర్సిటీ సమస్యను ఇటీవల పరిష్కరించాం. వైకాపా నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ నోరు అదుపులో పెట్టుకోవాలని గతంలోనే చెప్పేవాడిని. నా మాట విననందుకు ఇప్పుడు వాళ్లు ఫలితం అనుభవిస్తున్నారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు.

# వృద్ధులను గౌరవించుకోవడం మన బాధ్యత



మొదటి పేజీ తరువాయి


వెల్లి పింఛను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. పింఛన్ల పంపిణీలో భాగంగా పెరవలి మండలం అన్నవరప్పాడులో బుధవారం పలువురు వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నవరప్పాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పునరుద్ధరణకు రూ. 2 కోట్లు మంజూరు చేయించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే పుష్కరాలకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రంగినీడి గంగాధరరావు కుమారుడు సత్యనారాయణ (బాబి) ఇటీవల మృతి చెందడంతో గంగాధరరావును, సోదరుడు కట్లయ్యల కుటుంబాలను మంత్రి పరామర్శించారు.

## పర్యాటకంగా అగ్రస్థానంలో ఎపి

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కందుల**

**అమరావతి :** 2026లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకుల గమ్యస్థానంగా మారుతుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చేయడం ద్వారా వచ్చే ఏడు ఎపిని అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ఈసందర్భంగా మంత్రి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కళలు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్నామని.. వాటికి పునరుజ్జీవం వస్తుందని తెలిపారు. సినిమాటోగ్రఫీలో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికామని, సామాన్యులకు సినిమాను చేరువ చేసేందుకు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 2026లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసేందుకు ప్రజలందరి దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రతి పేదవాడి ఇంటా సుఖసంతోషాల వెలుగులు నిండాలని, ఆంధప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి కందుల దుర్గేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కర్నూలు, కడప మీదుగా భారీ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్...



మొదటి పేజీ తరువాయి

మధ్య 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రూ.19,142 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న ఈ రహదారి, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, కడప మీదుగా చెన్నై వరకు అనుసంధానం కానుంది. 374 కిలోమీటర్ల పొడవైన ఈ యాక్సెస్-కంట్రోల్డ్ హైవే నిర్మాణం ద్వారా పశ్చిమ, తూర్పు తీరాల మధ్య రవాణా వ్యవస్థ మరింత పటిష్ఠం కానుంది. ఈ ప్రాజెక్టుతో సూరత్-చెన్నై మధ్య ప్రయాణ దూరం 201 కిలోమీటర్లు తగ్గనుండగా, ప్రయాణ సమయం ఏకంగా 31 గంటల నుంచి 17 గంటలకు పడిపోతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టును బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ (బీూ) టోల్ పద్ధతిలో అభివృద్ధి చేయనున్నారు. కేబినెట్ భేటీ అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, "ఈ రోజు నాసిక్-షోలాపూర్ కారిడార్ కు ఆమోదం లభించింది. ఇది అక్కల్‌కోట్ నుంచి కర్నూలు, కడప మీదుగా చెన్నై వరకు విస్తరిస్తుంది" అని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 251 లక్షల పనిదినాలు, పరోక్షంగా 313 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఇదే సమావేశంలో, ఒడిశాలోని జాతీయ రహదారి-326 (మోహన-కోరాపుట్ సెక్షన్) విస్తరణకు కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.1,526.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా గజపతి, రాయగడ, కోరాపుట్ వంటి గిరిజన జిల్లాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ఈ పనులను ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఱూజ) పద్ధతిలో 24 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రహదారి అభివృద్ధి వల్ల మోహన, కోరాపుట్ మధ్య ప్రయాణ సమయం దాదాపు 3 గంటలు ఆదా అవుతుంది.

# అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

మొదటి పేజీ తరువాయి



పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి-లేమ్లలెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

● స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు



**నిజామాబాద్, డిసెంబర్ 31( సమయం న్యూస్).** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా ఇలా త్రిపాఠి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం 2.40 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ నుశాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి పరిచయం చేసుకున్నారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితా పోలింగ్ స్టేషన్ ల పై రాజకీయ పార్టీల సమావేశం.

● జిల్లా కలెక్టర్



**నిర్మల్ డిసెంబర్31( సమయం న్యూస్).:** మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. వారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితారూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు .ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్పల గణేష్, శ్రావణ్ రెడ్డి, అజంబిన్ యహీయా, రాము, సయ్యద్ హైదర్, నాందేడపు చిన్ను, భరత్వి, జయ్, మజార్, వినోద్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 31 :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులను కుదించి ముంపు గ్రామాలను మునిసిపాలిటీలో కలపడం వలన పాత వార్డులు అన్ని చిన్నాభిన్నం అయిపోయి వార్డులలో ఓటర్లను కూడా భారీగా పెంచి మున్సిపాలిటీని మొత్తం గందరగోళంగా మార్చడం జరిగింది. దీనిని పూర్తిగా సరిచేసి ముంపు గ్రామాలను ప్రత్యేక వార్డులుగా సరిచేయాలని బుధవారంరోజు గజ్వేల్ కి విచ్చేసిన కలెక్టర్ కి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్యాణ్ కార్ నర్సింగరావు , ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు , జన సమితి కన్వీనర్ నీరుడు స్వామి వివిధ పార్టీల నాయకులు అందరూ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## వివేకా విద్యా భారతి హైస్కూల్ విద్యార్థులకు దేశ భక్తి గురించి వివరిస్తున్న సుబేదార్ డి.రమేశ్



**అమంగల్, మున్సిపల్,(మం)డిసెంబర్,31(సమయం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా అమంగల్ పట్టణ కేంద్రంలోని వివేకా విద్య భారతి హై స్కూల్ లో విద్యార్థులకు దేశ భక్తి గురించి వివరణ ఇచ్చిన సుబేదార్ డి.రమేష్.విద్యార్థులు చిన్నప్పటి నుంచి దేశం పట్ల, దేశ సైన్యం పట్ల, జాతీయ జెండా పట్ల దేశభక్తి కలిగి ఉండాలని, భవిష్యత్తులో దేశాన్ని కాపాడే సైనికులుగా, మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.అతి తక్కువ ఫీజుతో మంచి విద్యను అందిస్తున్న యజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచి చదువుతో పాటు, స్పోర్ట్స్ మరియు జాతీయ భావలు నేర్పే ఏకైక పాఠశాల అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహముద్, కరస్పాండెంట్ శ్రీనివాసులు,ఉపాధ్యాయులు మల్లేష్, విజేందర్,పాల్గొని వారిని అభినందించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే వారు బోకేలు తేవద్దు

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ డిసెంబర్31( సమయం న్యూస్). :** నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలవడానికి వచ్చే సందర్శకులకు జిల్లా యంత్రాంగం తరపున ఒక వినూత్నమైన, సామాజిక బాధ్యతతో కూడిన విజ్ఞప్తి చేశారు.సాధారణంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులను కలవడానికి వచ్చే వారు బొకేలు, శాలువాలు, స్వీట్లు తీసుకువచ్చే ఆనవాయితీ ఉందని, అయితే ఈసారి ఆ సంప్రదాయానికి భిన్నంగా, సమాజానికి ప్రత్యక్షంగా ఉపయోగపడే విధంగా బహుమతులు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. “COMEWITHBOOK అనే నినాదంతో,



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే

వారు పిల్లల సాహిత్య పుస్తకాలను తీసుకువచ్చి పాఠశాల గ్రంథాలయాలకు విరాళంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరిగి, పఠన అలవాటు మరింత బలపడుతుందని కలెక్టర్ తెలిపారు. అలాగే బొకేలు, శాలువాల బదులు పేదలకు ఉపయోగపడే వస్తువులను మాత్రమే బహుమతులుగా తీసుకురావాలని సూచించారు. దుప్పట్లు (బ్లాంకెట్స్), పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి వంటివిఈ కార్యక్రమం ద్వారా సేకరించిన వస్తువులను జిల్లాలోని పేద ప్రజలకు, నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ వివరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరిని కలవడంతో పాటు, వారి శుభాకాంక్షలను సాదరంగా స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ డిసెంబర్31( సమయం న్యూస్). :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్సి సింగ్ సరోజ, సుతోష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్ వారం లోపు పూర్తి చేయాలి

● భూభారతి పెండింగ్ దరఖాస్తులను
● సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, డిసెంబర్ 31( సమయం న్యూస్).:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు , తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ మ్యాపింగ్ పురోగతి, భూభారతి దరఖాస్తుల స్థితిగతులనుసమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,బి ఎల్వోలు, బిఎల్వో సూపర్వైజర్ల సమన్వయంతో ఫీల్డ్ స్థాయిలో ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు.ఏ ఈ ఆర్ ఓ వారిగా రోజువారీ పురోగతి నివేదికలు తీసుకొని రెగ్యులర్‌గా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. జాప్యం జరగకుండా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని తహసిల్దార్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. పూర్తి పారదర్శకంగా భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ డిసెంబర్31( సమయం న్యూస్).:** ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక బొక్కల్ గూడలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికి గ్రామదేవతకు పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి అవగాహన కలిగి ఉండాలని, అన్ని వర్గాల ప్రజలకు హక్కులు రాజ్యాంగం ద్వారానే లభిస్తున్నాయని తెలిపారు. విద్య ద్వారా గౌరవం లభిస్తుందని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. ఆడపిల్లలకు ఎలాంటి పరిమితులు విధించకుండా తల్లిదండ్రులు వారి విద్య, భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సమాజంలో మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత చెడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిపై జిల్లా యంత్రాంగం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ సేవాభావంతో పనిచేయాలని, మంచి పనుల ద్వారా సమాజంలో చిరస్థాయిగా నిలవాలని సూచించారు. గుట్కా వంటి క్యాన్సర్ కారకమైన చెడు అలవాట్లను విడిచిపెట్టి, ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కొత్త సంవత్సరం నుండి మంచి తీర్మానాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం వృద్ధులకు చేతికర్రలు, మంకీ క్యాపులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ అశోక్, ఎంఈవో సోమయ్య, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శశికాంత్, తోట విజయ్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్, రెవెన్యూ సిబ్బంది ప్రకాష్, కాలనీ వాసులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి

● సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

● వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం




**కరీంనగర్ డిసెంబర్31( సమయం న్యూస్).:** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని, అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాల వారీగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు.సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించు కోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. యూడీఐడీ కార్డుల జారీ, ఇతర అంశాలపై వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పీడీ డీఆర్డీఏ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రచారం అవుతున్న అంశాలు అవాస్తవం

- ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తాం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల డిసెంబర్ 31( సమయం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎంపికై అవార్డు పొందిందని, సోషల్ మీడియాలో జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న అంశాలు పూర్తిగా అవాస్తవమని, ఈ విషయంలో ఎవరికైనా ఏమైనా అనుమానం ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు, సిబ్బంది కష్టపడి పని చేస్తేనే జాతీయస్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.ఎస్.ఆర్., డి ఎం ఎఫ్ టి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పనుల పురోగతి ఫోటోలను సంబంధిత పోర్టల్ లో అప్ లోడ్ చేయడంతో పాటు పనుల జియో టాగింగ్ జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ బృందం రాండం విజిట్ చేసి పనులను నిర్ధారించిన తరువాత ఫోటోలు అప్ లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి పబ్లిక్ పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేయవచ్చని, అంతేకాకుండా క్యాచ్ ద రైన్ పథకంలో సైతం పథకానికి సంబంధించిన ఫోటోలను అప్ లోడ్ చేయవచ్చని, ఈ క్రమంలో ఎవరైనా తప్పుగా పోర్టల్ లో ఫోటో అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. జల్ సంచాయి జన బాగీదారి కార్యక్రమంలో పనులు పూర్తి స్థాయిలో జరిగి ఎం.బి., మస్టర్ లను నిర్ధారించిన అనంతరం ఫోటోలు అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు, అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా జిల్లా యంత్రాంగానికి అపఖ్యాతి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మవద్దని, అవాస్తవ వార్తలను ఎవరు ప్రచారం చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాలార్ నగర్ 'భూ ఆధార్' సర్వే పైలట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయండి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్ డిసెంబర్31( సమయం న్యూస్) :** మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సాలార్ నగర్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన 'భూ ఆధార్' సర్వే పైలట్ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామంలోని ప్రతి భూ యజమానికి సంబంధించిన భూమి వివరాలను స్పష్టమైన సరిహద్దులతో పాటు ఖచ్చితమైన అక్షాంశాలు, రేఖాంశాలతో గుర్తించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో భూ సర్వే పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, సర్వే పనులను వేగవంతం చేయాలని, అమలు సమయంలో ఎదురయ్యే సమస్యలు లేదా అభ్యంతరాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) ఈ. నవీన్, అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ సర్వే అశోక్, తహసీల్దార్లు, సర్వేయర్లు, తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపయ్యపేట డిసెంబర్31( సమయం న్యూస్). :** బుధవారం పాపన్నపేట మండలంలోని లక్ష్మీ గ్రోమోర్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిల్వ ఉన్న ఎరువులు, విత్తనాల స్టాక్ వివరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఎరువుల నాణ్యత, నిల్వ విధానం, విక్రయ ధరలు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఉన్నాయా లేదా అన్న అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఎరువులు సకాలంలో అందించాలని, అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. యూరియా కోసం రైతులు ఎవరు ఆందోళన చెందొద్దనీ, రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు జిల్లాలో ఉన్న అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు. అక్టోబర్ 2025బిజనవరి 26 సంవత్సరానికి మన జిల్లాకు 12,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటుందని రాష్ట్రానికి ప్రతి పాదానాలు పంపామన్నారు. డిసెంబర్ 30 నాటికి మెదక్ జిల్లాకు 12663 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందను తెలిపారు. 8000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులు ఇప్పటివరకు కొనుగోలు చేయడం కూడా జరిగిందనీ, ఇంకా జిల్లాలో 4000 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. జిల్లాలో మన అవసరానికి మించి యూరియా జనవరి కి కూడా రాబోతుందనీ రైతులు గమనించాలన్నారు. రైతులు యూరియా దొరకదేమోనని ఆందోళన చెందవలసిన అవసరం లేదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మారుతినగర్ లో పనులను పరిశీలించిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి డిసెంబర్31( సమయం న్యూస్). :** ఈ రోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ జి. హెచ్. ఎం. సి అధికారులతో కలిసి మారుతి నగర్, నర్సింహారెడ్డి నగర్ లలో దాదాపు 72 లక్షల రూపాయల వ్యయం తో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించడం జరిగింది.

ముఖ్యంగా శివాజీ పార్క్ లో జరుగుతున్న సుందరీకరణ పనులు, మారుతి నగర్ స్మశాన వాటిక పనులు మరియు నర్సింహారెడ్డి నగర్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ పనులను పరిశీలించడం జరిగింది. పనులను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, ఏ. ఈ నవీన్, రమేష్, జైకృష్ణ, హరి గౌడ్, ఆనంద్, శంకర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపండి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ డిసెంబర్31( సమయం న్యూస్).:** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీరకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల మంగళవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో ఇన్స్ స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్.ఐలు జె. విల్సన్, పి. ప్రకాష్ రెడ్డి, ఆర్.ఎస్.ఐ కె. ప్రభాకర్, ఏ.ఆర్.ఎస్.ఐ లు అబ్దుల్ రఫీక్, యం. రవి వున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సుధీర కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీ, సురేంద్ర, ఆర్.ఐ సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా కొరత పై అదనపు కలెక్టర్ తో చర్చించిన వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్



**కరీంనగర్ డిసెంబర్31( సమయం న్యూస్).:** శ్రీమతి సుచరిత సంయుక్త వ్యవసాయ సంచాలకులు వ్యవసాయ డైరెక్టర్ కార్యాలయం నుంచి వచ్చి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో యూరియా సరఫరా పర్యవేక్షించుటకు గాను కరీంనగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ వారిని కలిసి చర్చించడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, జిల్లా మార్క్ఫెడ్ అధికారి, జిల్లా ఇజమీ అధికారి, జిల్లా హకా అధికారి , మరియు ఇతర అధికారుల తో సమావేశమై యూరియా సరఫరా పై సూచనలు చేశారు. గాజూా, మనకొండురు సందర్శించి , షామియానా, త్రాగు నీరు, కుర్చీలు, రెండు సేల్ కౌంటర్లు పర్యవేక్షించారు. యూరియా సరఫరా కు మండల వారి గా పర్యవేక్షకులను జిల్లా కలెక్టర్ వారు నియామకం చేశారు.

# రాయపోల్ ఎఎస్ఐ కృష్ణం రాజు పదవీ విరమణ

- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ లతిప్.



**రాయపోల్, డిసెంబర్ 31:** రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎఎస్ఐ కృష్ణం రాజు బుధవారం పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) లతిప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎఎస్ఐ కృష్ణం రాజు పోలీస్ శాఖలో దశాబ్దాల పాటు నిజాయితీగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని ప్రశంసించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన సేవలు మరువలేనివని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కూడా కృష్ణం రాజు ఆరోగ్యంగా, సుఖశాంతులతో జీవితాన్ని గడపాలని సీఐ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ మానస,దిశ సభ్యులు రవీందర్ రెడ్డి అధికారులు,సిబ్బంది పాల్గొని కృష్ణం రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ.713 కోట్లు విడుదల

**హైదరాబాద్ డిసెంబర్31( సమయం న్యూస్):** రాష్ట్రం లోని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో డిసెంబర్ మాసానికి సంబంధించి రూ.713 కోట్లు విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ సీఎం ఆదేశం మేరకు ఆర్థిక శాఖ అధికారులు డిసెంబర్ మాసానికి సంబంధించిన రూ.713 కోట్ల బిల్లులు బుధవారం విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలకు ప్రతినెల రూ 700 కోట్ల చొప్పున విడుదల చేస్తామని గతంలో ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఆ తర్వాత ఆగస్టు మాసం నుంచి ప్రతినెల కనీసంగా 700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తోంది. విడుదల చేసిన బిల్లులో ఉద్యోగుల గ్రాట్యూటీ, జిపిఎఫ్, సరెండర్ లీవులు అడ్వాన్స్ లకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.

# ట్రాన్స్జెండర్. సబ్సిడీ తో రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబ్ నగర్ డిసెంబర్31( సమయం న్యూస్).:** మహబూబ్ నగర్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్ వ్యక్తులకు 100% సబ్సిడితో ఆర్థిక పునరావాస పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ అధికారిణి యస్.జరీనా బేగం తెలిపారు. అర్హులైన ముగ్గురు(3) ట్రాన్స్ జెండర్స్ కు ఒక్కొకరికి రూ .75 వేల చొప్పున మొత్తం 1 యూనిట్ కు రూ .75 వేలు వందశాతం సబ్సిడీ మీద జిల్లాకు కేటాయించడం జరిగింది. దరఖాస్తు చేసుకునేందుకు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలని, 18 నుంచి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలి, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50 లక్షలు , పట్టణ ప్రాంతాలలో రూ . 2 లక్షలు ఆదాయం మించొద్దని తెలి పారు నమూనా దరఖాస్తులను, అర్హత ప్రమాణాలను జిల్లా సంక్షేమ శాఖ కార్యాల యములో పొంది తేది. 9/01/2026 లోపు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ సంక్షేమాధికారిణి కార్యాలయం, కలెక్టరేట్, మహాబుబ్ నగర్ లో అందజేయాలని ఆమె ఈ ప్రకటన లో కోరారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 31( సమయం న్యూస్).** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఇలా త్రిపాఠి శుభాకాంక్షలు ప్రకటించారు. 2026 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, అందరి ఇళ్లలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ జిల్లాను ప్రగతి బాటలో పయనింపజేసేందుకు కలిసికట్టుగా కృషిని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ కే హైమావతి.**



**మిరుదొడ్డి డిసెంబర్31( సమయం న్యూస్) :** మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ ఓపి చాలా మంది చూశారని అభినందించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ అనుమతి లేనిదే మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది వరకు ఎవరు కూడా సెలవు తీసుకోకూడదని ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అందించిన సెలవులు మాత్రం ప్రతి సిబ్బంది వినియోగించుకోవాలని లేనియెడల జీతంలో కోత విధించాలని మెడికల్ ఆఫీసర్ ని ఆదేశించారు. ఫార్మాసి గదిలో మందులను తనికి చేశారు. ఆయా సీజన్ లకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని కాలం చెల్లిన మందులు వాడకూడదని ఫార్మాసిస్ట్ ను ఆదేశించారు. ల్యాబ్ గదిని పరిశీలిస్తూ పరీక్షల వివరాలు ఆరా తీశారు. పరీక్షలు నిర్వహించడానికి అన్ని పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ ను ఆదేశించారు. పి ఎచ్ సి వచ్చే రోజులకు మెరుగైన వైద్యం అందించాలని గర్భిణీ మహిళలను నేల వారిగా మానిటర్ చేసి ప్రభుత్వ దవాఖా నలో ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బందిని ఆదేశించారు.

## బాలసదనం చిన్నారులతో నూతన సంవత్సర వేడుకలు

● జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి డిసెంబర్31( సమయం న్యూస్) :** బుధవారం జిల్లా కేంద్రంలోని బాలసదనంలో నివసిస్తున్న చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులతో కలసి సహపంక్తి భోజనం చేసి, వారి సంక్షేమం పట్ల జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. బాలల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. చిన్నారులతో కలిసి భోజనం చేస్తూ, వారితో ఆత్మీయంగా ముచ్చటించిన జిల్లా కలెక్టర్ వారు పెద్దయ్యాక ఏమవుతారో ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల సమాధానాలను ఆనందంగా స్వీకరించి, వారి కలలు నెరవేరేలా కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా 134.9 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న బాలసదనం భవన నిర్మాణాన్ని పరిశీలించి అన్ని హంగులతో మార్చి లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ రవితేజ, ఇషీ ప్రమీల, వవజూతీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి స్రవంతి, సంబంధిత అధికారులు, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో యూరియా సరఫరాపై ప్రత్యేక అధికారి పర్యటన



**కామారెడ్డి డిసెంబర్31( సమయం న్యూస్).:** కామారెడ్డి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ పరిస్థితులపై సమీక్ష నిర్వహించేందుకు హైదరాబాదు వ్యవసాయ శాఖ డైరెక్టరేట్ ద్వారా నియమించబడిన ప్రత్యేక అధికారి శ్రీమతి శైలజ ,వారి బృందం బుధవారం జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆమె ముందుగా జంగంపల్లి ప్యాక్స్ (గూజా) ను సందర్శించి యూరియా నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ, ప్రతి రైతుకు ఎకరానికి గరిష్టంగా మూడు యూరియా సంచులు మాత్రమే పంపిణీ చేయాలని, అలాగే ఎకరానికి మించి సాగు చేసే రైతులకు అవసరమైన యూరియాలో 50 శాతం వెంటనే, మిగతా సంచులను 15 రోజుల వ్యవధిలో అందించాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కామారెడ్డిలోని గ్రోమోర్ కేంద్రాన్ని సందర్శించి, ఈపాస్ వ్యవస్థ, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, ధరల బోర్డులు, యూరియా నిల్వలను సమగ్రంగా పరిశీలించారు. తదుపరి సదాశివనగర్ ప్యాక్స్ సొసైటీని కూడా సందర్శించి అక్కడి యూరియా సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , జిల్లా సహకార అధికారి రామమోహన్ , సహాయ వ్యవసాయ అధికారులు అపర్ణ , టెక్నికల్-చాణా విజయభారతి , స్టేట్ ఆఫీస్-రూ షర్మిల , టెక్నికల్ ఆఫీసర్ శివ , మండల వ్యవసాయ అధికారులు పవన్ , ప్రజాపతి , నరేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఖాకీ చొక్కా వెనుక దాక్కుంటే చట్టం వదిలిపెట్టదు!



**సమయం ప్రత్యేక ప్రతినిధి :** యూనిఫాం ధరించినంత మాత్రాన చట్టం మీ జేబులో ఉన్నట్లు కాదు. ఖాకీ చొక్కా అనేది బాధ్యతకు చిహ్నమే తప్ప, అక్రమాలకు రక్షణ కవచం కాదని అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అత్యంత ఘాటుగా హెచ్చరించారు. విధి నిర్వహణలో అలసత్వాన్ని ప్రదర్శిస్తూ, చట్టం పేరుతో అరాచకాలకు పాల్పడితే ఏ స్థాయి అధికారినైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకత లేని ప్రతి చర్యపై శాఖాపరమైన విచారణతో పాటు క్రిమినల్ కేసులు కూడా తప్పవని ఆయన గర్జించారు. తన పర్యవేక్షణలో అక్రమార్కులకు తావులేదని, నిజాయితీ గల వారికే ఈ వ్యవస్థలో పెద్దపీట వేస్తానని భరోసా ఇస్తూ పోలీసు కార్యాలయంలో ప్రకంపనలు సృష్టించారు.

**క్రమశిక్షణే వ్యవస్థకు వెన్నెముక..**

పోలీసు వ్యవస్థలో 'డిసిప్లిన్' అనేది కేవలం నియమావళి మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి. సాయుధ బలగాల కార్యాలయాన్ని తనిఖీ చేసిన సందర్భంలో ఎస్పీ గారు మాట్లాడుతూ, క్రమశిక్షణ లేని బలగం లక్ష్యం లేని ఆయుధం వంటిదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయుధాల నిర్వహణపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ‹తుప్పు పట్టిన తుపాకులు మీ అసమర్థతకు నిదర్శనం. ఆయుధమే నీ ప్రాణం, దానిని శుభ్రంగా ఉంచుకోలేని వాడు పోలీసు అనే పదానికే అనర్హుడు› అని మండిపడ్డారు. ప్రతి ఆయుధాన్ని నిత్యం శుభ్రపరచాలని, అత్యవసర సమయాల్లో ఆయుధం మొరాయిస్తే ప్రజల ప్రాణాలకు ఎవరు గ్యారెంటీ ఇస్తారని అధికారులను నిలదీశారు.

**నిజాయితీ లేని ఖాకీ - సమాజానికి శాపం..**

విధుల్లో నిజాయితీ లేని పోలీసు.. అపరాధి కంటే ప్రమాదకరమని ఎస్పీ ఉద్ఘాటించారు. పోలీసు శాఖలో ఉంటూ చట్టం నుండి తప్పించుకోవాలని చూడటం అక్షమ్యమని తెలిపారు. ఖాకీ చొక్కా వెనుక దాక్కుని విధులకు గైర్హాజరయ్యే వారిపై 'ఉక్కుపాదం' మోపుతామని హెచ్చరించారు. చట్టాన్ని అమలు చేసేవారే దానిని ఉల్లంఘిస్తే, సామాన్య ప్రజలకు వ్యవస్థపై ఉన్న నమ్మకం సడలుతుందని, ఆ నమ్మకాన్ని కాపాడటమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన వివరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్ఐలను ఆదేశించారు.

**రికార్డుల మాయాజాలంపై నిఘా..**

మోటార్ వెహికల్ విభాగం మరియు స్టోర్స్ తనిఖీలో ఎస్పీ గారి చూపు డేగకన్నులా సాగింది. రికార్డుల నవీకరణలో జాప్యాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ‹తప్పుడు ఎంట్రీలు రాస్తే సర్వీస్ బుక్‌లో బ్లాక్ మార్క్ తప్పదు› అని హెచ్చరించారు. వాహనాల కండిషన్ కేవలం కాగితాల మీద కాదు, క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. హోంగార్డుల నుండి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరి పూర్తి వివరాలు, వారి సేవా కాలంలోని ప్రతి అంశం రికార్డు నందు పొందుపరచాలని, పారదర్శకత లేని రికార్డులు ఉంటే సంబంధిత విభాగాల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**పైరవీలకు చెల్లుచీటి..** సిబ్బంది మధ్య ఎటువంటి భేదభావాలు ఉండకూడదని, 'రొటేషన్' పద్ధతిలో అందరికీ సమానమైన విధులు కేటాయించాలని ఆదేశించారు. కొందరికి ఏసీ గదులు, కొందరికి ఎండలో డ్యూటీలా? అన్న పక్షపాత ధోరణికి తన వద్ద చోటు లేదన్నారు. అదే సమయంలో, సిబ్బంది ఎదుర్కొంటున్న వ్యక్తిగత సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. సెలవుల మంజూరులో అధికారులు పారదర్శకత పాటించాలని, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ విశ్రాంతి కల్పించాలని సూచించారు. ‹సమస్య ఉంటే నేరుగా నా వద్దకు రండి.. పరిష్కరించే బాధ్యత నాది› అని సిబ్బందిలో ధైర్యం నింపారు.

**అప్రమత్తతే ఆయుధం..** జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు నిమిషాల వ్యవధిలో స్పందించేలా సంసిద్ధత కలిగి ఉండాలని ఎస్పీ పిలుపునిచ్చారు. స్పెషల్ పార్టీ సిబ్బంది విధులకు వెళ్లేటప్పుడు లాఠీ మరియు రక్షణ పరికరాలను తప్పనిసరిగా ధరించాలని రూల్స్ గుర్తుచేశారు. యువ పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని నేర నియంత్రణలో వేగవంతమైన ఫలితాలను సాధించే దిశగా ప్రోత్సాహం అందిస్తామన్నారు. చట్టం యొక్క కత్తి సామాన్యులకైనా, పోలీసులకైనా ఒక్కటేనని, రాజ్యాంగ విధిని నిర్వర్తించడంలో ఎవరైనా విఫలమైతే కఠిన చర్యలు ముమ్మాటికీ ఉంటాయని హెచ్చరిస్తూ జిల్లా ఎస్పీ తన పర్యటనను ముగించారు.

## అగ్రంపహాడ్ జాతర ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- అగ్రంపహాడ్ లో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల
- అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**హనుమకొండ డిసెంబర్31( సమయం న్యూస్) :** అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతరకు అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లను పూర్తి చేసి విజయవంతంగా నిర్వహించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ లోని శ్రీ సమ్మక్క, సారలమ్మ ఆలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి జాతర ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం సమీక్షా సమావేశంలో వారు పాల్గొనగా దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య, విద్యుత్, ఆర్టీసీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, సాగునీటిపారుదల, ఎక్సైజ్, అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులతో ఆయా శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన జాతర ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్షించారు.

ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తిచేసి ప్రశాంతంగా సాగే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. జాతరలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. జాతరకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తుంటారు కాబట్టి వాహనాల పార్కింగ్ సమస్య తలెత్తకుండా తగిన స్థలాలను గుర్తించి ఏర్పాట్లు చేయాలన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు చుట్టుపక్కల రైతులతో మాట్లాడి పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత రైతులకు ఐదు వేల పరిహారం అందజేయాలన్నారు. జాతరకు వచ్చే రహదారులలో మూలమలుపులు ఎక్కువగా ఉన్నాయని వాటి వద్ద తగిన జాగ్రత్త చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. భక్తులు స్నానాలు చేసే ఎస్సారెస్పీ కెనాల్ లో తగిన నీరు ఉండేవిధంగా, అదేవిధంగా అగ్రంపహాడ్ చెరువు వద్ద కూడా సాగునీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమావేశం అనంతరం జాతర ఏర్పాట్లపై సమీక్ష చేసుకుని స్థల పరిశీలన చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సౌకర్యం మెరుగ్గా ఉండాలని, అదనంగా నీటి వసతులు కల్పించాలని మిషన్ భగీరథ శాఖ అధికారులకు సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, ఎక్కడ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల వెంట తప్పనిసరిగా విద్యుత్ దీపాలు ఉండాలన్నారు. అదనంగా పోల్స్ ఏర్పాటు చేసి లైట్స్ పెట్టాలన్నారు. రోడ్లు బాగుండాలని, రోడ్లకు ఇరువైపులా జంగల్ క్లియరెన్స్ చేయించాలన్నారు. జాతరలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వాహనం అందుబాటులో ఉండాలన్నారు. జాతర లో గుడుంబా నియంత్రణ కు పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ ప్రాంగణంలో పటిష్ట క్యూలైన్లు ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. వచ్చేనెల 20వ తేదీన మరోసారి జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోనే అగ్రంపహాడ్ సమ్మక్క, సారలమ్మ జాతర.. పెద్ద జాతర అని, ఈ జాతరకు సుమారుగా పది నుండి 12 లక్షలు మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు వస్తారని అన్నారు. ఇక్కడ దర్శనం చేసుకున్న అనంతరం మేడారానికి భక్తులు తరలి వెళ్తుంటారని పేర్కొన్నారు. లక్షల సంఖ్యలో భక్తులు దర్శనం కోసం వస్తుంటారు కాబట్టి జాతరకుపటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర ఏర్పాట్లు, నిర్వహణ పై మరోసారి సమీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు. వివిధ శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఆలయ ఈవో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ జాతర నిర్వహణకు దేవాదాయ శాఖ తరపున ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. గతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఈ జాతరకు వంద సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, పరకాల ఏసిపి సతీష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, ఆర్టీసీ డిఎం దరంసింగ్, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు అగ్రంపహాడ్, అక్కంపేట, చౌళ్లపల్లి సర్పంచులు మహేందర్, సాంబయ్య, రాజేశ్వరరావు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన 9 మంది జిహెచ్ఎంసి ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు

**హైదరాబాద్, డిసెంబర్ 31( సమయం న్యూస్).** ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో వివిధ కేటగిరీల లో పనిచేసిన 9 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం పదవీ విరమణ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... పదవీ విరమణపొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతోసేవలందించారన్నారు. వారి క ృషి, అందించిన సేవలు తమ సహచర ఉద్యోగులకు స్ఫూర్తిగానిలుస్తాయన్నారు. రిటైర్మెంట్ అన్నది జీవితంలో కొత్త అధ్యాయం లాంటిదని, రిటైర్మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూఆరోగ్యంతో, ఆనందంగా



గడపాలని ఆయన సూచించారు. వారి ముమ్ముందు జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.ఓ దశరథం, ఏ.ఎం.సి శారద, పర్యవేక్షకులు మహేశ్వరి, సహద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు

# పరిశుభ్రనగరంగా గ్రేటర్ హైదరాబాద్ ను తీర్చిదిద్దాలి

- పారిశుద్ధ్య కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలి
- జోనల్, డిప్యూటీ కమిషనర్లకు కమిషనర్ ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 31( సమయం న్యూస్) :** పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపడుతూ... గ్రేటర్ హైదరాబాద్ ను పరిశుభ్రనగరంగా తీర్చిదిద్దాలని కమిషనర్ ఆర్ వి కరన్ జోనల్, డిప్యూటీ కమిషనర్ లు , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగం ఇంజినీర్లకు కమిషనర్ ఆర్ వి కరన్ సూచించారు.బుధవారం గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా చేపట్టిన జీహెచ్ఎంసీ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మూడోరోజు రోడ్లకు ఇరువైపుల క్లీనింగ్ , డివైడర్లు, సెంట్రల్ మీడియం , కెర్బ్ ల క్లీనింగ్ నిర్వహించారు. శంషాబాద్ జోనల్ పరిధిలో ఆదిభట్ల, కొంగర కలాన్, బొంగుళూరు లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

మొదటి రోజు ఫుట్ ఓవర్ బ్రిడ్జి క్లీనింగ్ చేపట్టగా, రెండో రోజు ఫ్లై ఓవర్ ల క్లీనింగ్ చేపట్టారు.ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కరన్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశుద్ధ్యం మరింతగా మెరుగుపరచడానికి జోనల్, డిప్యూటీ కమిషనర్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విభాగం ఇంజనీర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కరన్ ఆదేశించారు. రానున్న రోజుల్లో చెరువులు, నాలాలు,ఫుట్‌పాత్‌లు, పార్కులు , నిర్మాణ--కూల్చివేత వ్యర్థాల తొలగింపు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు వంటి కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా చేపట్టాలన్నారు.

క్షేత్ర తనిఖీలో కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ చంద్రకళ తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత అలాగే పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

- ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.

**హుజూర్ నగర్ డిసెంబర్31( సమయం న్యూస్) :** హుజూర్నగర్ పట్టణంలోని వి వి ఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన 53 వ జిల్లా స్థాయి విద్యా, బాల వైజ్ఞానిక ప్రదర్శన-2025 ముగింపు కార్యక్రమమునకు జిల్లా కలెక్టర్ బుధవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతక్కువ వయస్సు లోనే విద్యార్థులు సుస్థిర వ్యవసాయం,వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం, గ్రీన్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీ, వినోదాత్మక గణిత నమూనా నిర్మాణం, ఆరోగ్యం పరిశుభ్రత,నీటి సంరక్షణ నిర్వహణ లలో సమస్యలు గుర్తించి నూతన ఆలోచనలతో వినూత్న పద్ధతిలో సమస్యలను పరిష్కరించటం అభినందనీయమని తెలిపారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ చిన్నారులు ఇప్పుడే మదర్ బోర్డ్,సెన్సార్, కోతుల బెడద కొరకు పరికరాలు లను ఉపయోగించి సమస్యల పరిష్కరిస్తున్నారంటే రాబోయే 10 ఏళ్ల తర్వాత వారి నూతన ఆలోచనలతో రోబోటిక్స్ ను తయారు చేసే విధంగా ఉపాధ్యాయులు వారికి సైన్స్ అండ్ టెక్నాలజీ పై అవగాహన కల్పించాలని సూచించారు.

బుధవారంతో 2025 సంవత్సరం ముగుస్తుందని 2026 నూతన సంవత్సరం విద్యార్థులకి ఉజ్వల భవిష్యత్ ఉండాలని కోరుకుంటూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు జూనియర్ విభాగం లో 121,సీనియర్ విభాగం లో 133 మంది , ఇన్స్పెయిర్ 64 మంది విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను కలెక్టర్ వీక్షించారు.ఈలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీ పై ఆసక్తి పెరిగి, సమస్య పరిష్కార నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమమునకు ఆర్డీఓ శ్రీనివాసులు, డి ఈ ఓ అశోక్, తహసీల్దార్ కవిత, ఎంపిడిఒ సుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఎం ఈ ఓ లు సైదా నాయక్, సలీం షరీఫ్, ఛత్రు నాయక్,జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్,ఉపాధ్యాయని ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు హాజరైనారు.



# యాసంగి అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా నిల్వలు.

- రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దు.
- నారాయణపేట జిల్లాఎం. జె. సుధాకర్ జిల్లా వ్యవసాయ అధికారి



**నారాయణపేట, డిసెంబర్,31(సమయం న్యూస్):** జిల్లాలో ప్రస్తుత యాసంగి (రబీ) సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదు..జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలలో మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా సహా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నారాయణపేట మండలంలో 125.82 దామరగిద్ద మండలంలో 33.16 % ధన్వాడ మండలంలో 47.12 % కోస్గి మండలంలో 83.84% కృష్ణ మండలంలో 99.82 % మద్దూర్ మండలంలో 38.43 o% మాగనూర్ మండలంలో 74.88 % మక్తల్ మండలంలో 300.05o% మరికల్ మండలంలో 60.30 o% నర్వా మండలంలో 31.73o% ఊట్కూర్ మండలంలో 52.26 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువు డీ.ఏ.పీ ,ఎం.ఓ.పీ ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎరువుల పంపిణీ కేంద్రాలలో ప్రతీ చోట కౌంటర్లను నెలకొల్పి రైతులు వచ్చిన వెంటనే వారికి ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నాము. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగానే జిల్లా అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు తెప్పిస్తున్నామని అన్నారు. కోరిన వెంటనే ప్రభుత్వం రైతుల అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో యూరియా నిల్వలను జిల్లాకు కేటాయిస్తోందన్నారు. యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతోందని, పంపిణీలో పారదర్శకతకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని.

పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వారి అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని రైతులను కోరారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, దారి మళ్లించడం వంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, యూరియా పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# నూతన సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలి

- ప్రమాదాలకు దూరంగా ఉండాలి:జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
- జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ.



**నారాయణపేట,డిసెంబర్,31(సమయం న్యూస్):** జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అప్రమత్తత లేకుండా ప్రవర్తించి విషాదాలకు దారి తీయకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డిసెంబర్ 31 సాయంత్రం నుండి జనవరి 01 ఉదయం వరకు జిల్లావ్యాప్తంగా 50 టీమ్ లు ఏర్పాటు చేసి, అదనంగా బైక్ పెట్రోలింగ్, మొబైల్ పెట్రోలింగ్ మరియు ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటుచేసి వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌లు నిరంతరంగా నిర్వహించబడతాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది రేపు ఉదయం వరకు విధుల్లో అప్రమత్తంగా ఉంటారని, ప్రజల భద్రత మరియు రక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. అనవసరమైన ప్రమాదాలకు గురికావద్దని, బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.జిల్లాలో ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున, ముందస్తు పోలీస్ అనుమతి లేకుండా డీజే సౌండ్స్,బహిరంగ సమావేశాలు, మీటింగ్స్,భారీ వేడుకలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన కార్యక్రమాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు: మద్యం సేవించి వాహనాలు నడపవద్దు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం చేయరాదు. వేగ నియంత్రణ పాటించాలి హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి శబ్ద కాలుష్యానికి దూరంగా ఉండాలి. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదనిప్రజలు నిబంధనలకు సహకరించాలి అని ఎస్పీ తెలిపారు.చివరగా, నూతన సంవత్సరాన్ని సంతోషకరంగా, శాంతియుతంగా, సురక్షితంగా ప్రారంభించేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్పీ తెలిపారు.

# నూతన సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనం లో పోచారం భాస్కర్ రెడ్డి



**బాన్సువాడ డిసెంబర్ 31 (సమయం న్యూస్):** బాన్సువాడ నియోజకవర్గంనసురుల్లాబాద్ మండల పరిధిలో నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులోని కొచ్చేరి మైసమ్మ ఆలయం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు.మండల పరిధిలోని 19 గ్రామపంచాయతీలకు గాను 14 గ్రామపంచాయతీలలో పోచారం భాస్కర్ రెడ్డి బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రధాన పాత్ర సర్పంచులు, వార్డు సభ్యులదేనని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను సత్వరంగా కల్పించాలని, గ్రామీణ ప్రజలు ఎంతో నమ్మకంతో తమను ఎన్నుకున్నారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, పాఠశాలలు, అంగన్వాడీలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా పనిచేయాలని ఆయన కోరారు.ండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టుమెట్రిక్ ఉపకార వేతనాల గడువు పొడగింపు

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, పి కమలాకర రెడ్డి



**వికారాబాద్, డిసెంబర్,31(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా:- 2025 -26 విద్యా సంవత్సరములో వివిధ కళాశాలలో వివిధ కోర్సులలో విద్య నభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీ విద్యార్థులలో అర్హత కలిగిన విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యువల్) ఉపకార వేతనాలు (ఫీజు మరియు మెయింటేనెన్సు చార్జీలు) పొందేందుకు తమ దరఖాస్తుల వివరాలు ఈ-పాస్ http://telanganaepass. cgg.gov.in నందు అప్ లోడ్ చేసుకునేందుకు 31-03-2026 వరకు అవకాశం కల్పించబడిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, శ్రీ పి కమలాకర రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 వ తేది నుండి ఈ-పాస్ వెబ్సైటు దరఖాస్తులను ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు మైనారిటీ కులాలకు చెందిన కళాశాల విద్యార్థులందరూ(అర్హులైన వారు) ఈ అవకాశం వినియోగించుకోగలరని, సదరు కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ విద్యార్థులకు ఇట్టి సమాచారం అందజేసి వారిచే ఈ- పాస్ వెబ్ సైట్ నందు ఉపకార వేతనాలకై సకాలములో రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాలని వికారాబాద్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ పి కమలాకర రెడ్డి తెలియజేశారు.జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారివికారాబాద్ జిల్లా.

# నూతన సంవత్సరం శుభాకాంక్షల పేరిట వచ్చే లింక్ మెసేజ్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS



**నారాయణపేట, డిసెంబర్,31(సమయం న్యూస్) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు కొత్త కొత్త మార్గాలను అవలంబిస్తున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటన తెలిపారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు, గిఫ్ట్, ఆఫర్లు 'పేరుతో Happy New Year' అనే సందేశాలతో వాట్సాప్‌లో నకిలీ లింకులు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయని తెలిపారు. ఈ లింకులు సాధారణంగా క్రెడిట్ కార్డు సంవత్సరాంత ఆఫర్లు, నూతన సంవత్సరం బహుమతులు, ప్రయాణ రాయితీలు, ఈవెంట్ టికెట్లు, పండుగ ఆఫర్లు లాగా కనిపించేలా రూపొందించ'బడుతున్నాయని పేర్కొన్నారు.ఈ లింకులపై క్లిక్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌లో హానికరమైన ఫైల్ రహస్యంగా ఇన్‌స్టాల్ అవుతుందని, ఒకసారి అది ఇన్‌స్టాల్ అయితే ఫోన్‌లోని బ్యాంకింగ్ వివరాలు, కాంటాక్ట్స్, ఫోటోలు, వాట్సాప్ సమాచారం వంటి సున్నితమైన డేటాను దొంగిలించగలరని హెచ్చరించారు. తద్వారా నేరగాళ్లు బాధితుల పేరుతో ఇతరులను కూడా మోసం చేసే అవకాశం ఉందన్నారు.ఈ లింకులు చాలాసార్లు పరిచయమైన వ్యక్తుల లేదా కుటుంబ వాట్సాప్ గ్రూపుల ద్వారా ఫార్వర్డ్ అవుతుండటంతో అవి నిజమైనవిగా అనిపించే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు:శుభాకాంక్షలు, గిఫ్ట్, ఆఫర్లు పేరుతో వచ్చే లింకులపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దుయాప్ ఇన్‌స్టాల్ చేయమని లేదా అప్డేట్ చేయమని కోరే సందేశాలను నమ్మవద్దుఅధికారిక బ్యాంక్ లేదా సంస్థలు ఎప్పటికీ ఇలాంటి లింకుల ద్వారా వివరాలు అడగవని గుర్తుంచుకోవాలిఅనుమానాస్పద లింకులను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు

సైబర్ నేరానికి గురైతే తీసుకోవాల్సిన చర్యలు:వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలి లేదా www.cybercrime.gov.inవెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి నూతన సంవత్సరాన్ని సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ-వికారాబాద్ జిల్లా



**వికారాబాద్, డిసెంబర్,31(సమయం న్యూస్):** ఈ నెల 31.12.2025 తో ముగియనున్నవిద్యార్థిని విద్యార్థుల స్కాలర్ షిప్ దరఖాస్తు గడువును,పూర్తి స్థాయిలో దరఖాస్తులు చేసుకోనందున రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్ దరఖాస్తు తేదిని 31.03.2026 వరకు పొడిగించడం జరిగింది, కావున వికారాబాద్ జిల్లాకు చెందిన అర్హులైన యస్ సి,యస్ టి,బి సి మరియు మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మరియు అన్ని ప్రభుత్వ,ప్రైవేటు మరియు ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఇట్టి విషయం పట్ల అవగాహన కల్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.కమలాకర్ రెడ్డి తెలిపారు. స్కాలర్ షిప్ దరఖాస్తు నందు ఎవైన సాంకేతిక సమస్యలు తలెత్తిన లేదా పూర్తి వివరాలకు సమీకృత కలెక్టర్ గారి భవనం నందు గల సంబంధిత యస్ సి,యస్ టి,బి సి మరియు మైనారిటీ (%ాజ,నా,దీజ ు వీఅఅశీతీీఎ%) శాఖల కార్యాలయాలను సంప్రదించగలరని తెలిపారు.జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి వికారాబాద్ జిల్లా

## వరద బాధితులకు ఉచిత బియ్యం పంపిణీ

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- 29 వ డివిజన్ రామన్న పేట లో పంపిణీ చేసిన మేయర్.
- ఇంజనీరింగ్ శానిటేషన్ పనుల పరిశీలన.



**వరంగల్ డిసెంబర్31( సమయం న్యూస్). :** మెంథా తుఫాను వల్ల దెబ్బతిన వరద బాధితులకు ముఖ్య మంత్రి ఆదేశం మేరకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. బల్దియా పరిధి 29 వ డివిజన్ రామన్న పేట లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో భాగం గా మేయర్ బాధితులకు సన్న బియ్యం అందజేశారు. ఈ సందరరే గా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు మెంథా తుఫాను ప్రభావం వల్ల నగరం లో దెబ్బతిన ప్రాంతాల వారికి ఉచితం గా సన్న బియ్యం పంపిణీ తో పాటు 1030 మంది బాధితులను గుర్తించి వారికి రూ.15 వేల ఆర్థిక సహాయం బ్యాంక్ అకౌంట్ లోకి నేరుగా పంపించడం జరుగుతుందని ఈ మేయర్ తెలిపారు. అనంతరం డివిజన్ లో క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇంజనీరింగ్ శానిటేషన్ పనుల సమర్ధనిర్వహణకు సంబంధిత అధికారులకు మేయర్ తగు సూచనలు చేసి డ్రైన్ నిర్మిత పనుల్లో వేగం పెంచాలని విద్యుత్ స్తంభాలను తొలగించాలని మేయర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఏం హెచ్ ఓ డా.రాజేష్ తహసిల్దార్ శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పూర్తి చేసిన పనులు చూసినప్పుడే అభివృద్ధి తెలుస్తుంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాల పల్లి డిసెంబర్31( సమయం న్యూస్). :** బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని పెండింగ్ లో ఉన్న పనులు పూర్తయిన పనుల శంకుస్థాపనల పై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాల్టీ కి ప్రభుత్వం 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని కొన్ని చోట్ల పనులు పూర్తి చేయడం జరిగిందని పూర్తి చేసిన పనులకు శంకుశాపనలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ల కు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టి సంవత్సరాలు గడుస్తున్న పూర్తి చేయడం లేదని అలాంటి కాంట్రాక్టర్ల కు 60 కింద నోటీసులు జారీ చేసి కాంట్రాక్ట్ రద్దు చేయాలని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని ప్రమాదకరంగా ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించి మున్సిపాల్టీ ఆదాయం వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక చర్యలు తీసుకొని ఆసుపత్రి ఆవారా యాలని ,డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగు పరచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాల్టీ అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ప్రతి పనికి ఒక టైం లైన్ ను నిర్దేశించి ఒక అధికారిణి నియమించాలని నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయని కాంట్రాక్ ల పై చర్యలు తిసుకుంటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాఫిముభారక్ కళ్యాణ్ లక్ష్మీ చెక్కులు పంపిణీ.



**బాన్సువాడ డిసెంబర్31( సమయం న్యూస్).:** బాన్సువాడ నియోజక వర్గ కల్యాణలక్ష్మి,షాది ముబారక్ 78 మంది లబ్ధిదారులకు 78,09,048/- రూపాయల చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు గారు బాన్సువాడ నియోజక వర్గం రుద్రూర్ మండలం లో 31 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు,20 మంది షాది ముబారక్ లబ్ధిదారులకు మొత్తం 51 మందికి 51,05,916/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారురుద్రూర్ మండలం చిక్కడపల్లి లో 17 మందికి,రాయకూర్ లో 13 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు బాన్సువాడ నియోజక వర్గం చందూర్ మండలం 25 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు, ఇద్దరు షాది ముబారక్ లబ్ధిదారులకు మొత్తం 27 మందికి 27,03,132/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో రుద్రూర్ మరియు చందూర్ మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు

## బడా పహాడ్ ఉర్సు ఉత్సవాలు



**వర్ని డిసెంబర్31( సమయం న్యూస్).:** బాన్సువాడ నియోజకవర్గం, వర్ని మండలం లోని ప్రముఖ "హాజ్రత్ సయ్యద్ షాదుల్లా హస్సేని బాబా దర్గా" (బడాపహాడ్) ఉర్సు ఉత్సవాలలో భాగంగా ఈరోజు జలాల్‌పూర్ గ్రామంలో జరిగిన గంధం ఊరేగింపులో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు పాల్గొన్న వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, మైనారిటీ సోదరులు.

# యూరియా బుకింగ్ యాప్ తో రైతులకు మేలు

### గర్రెపల్లి ప్రాథమిక సహార సంఘంలో ఆకస్మికంగా తనిఖీలు చేసిన జేడీఏ వై. సుచరిత



**సుల్తానాబాద్ డిసెంబర్31( సమయం న్యూస్).:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని హైదరాబాద్ నుంచి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి జేడీఏ వై. సుచరిత అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక సహకార సంఘాన్ని ఆమె సందర్శించి, యూరియా బుకింగ్ యాప్ పైలట్ ప్రాజెక్టు అమలు తీరును క్షుణంగా పరిశీలించారు. ఈ సందరరేగా యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానం, సరఫరా ప్రక్రియ, స్టాక్ అప్‌డేట్లు, రైతులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో వివరంగా చర్చించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి యాప్‌పై వారి అభిప్రాయాలను సేకరించారు. యాప్ వినియోగం వల్ల ఎదురవుతున్న సమస్యలు, సూచనలను కూడా తెలుసుకున్నారు. జేడీఏ వై. సుచరిత మాట్లాడుతూ, గతంలో యూరియా కొరకు రైతులు ఒక మండలం నుంచి మరో మండలానికి తిరగాల్సి వచ్చేదని, ఎక్కడ స్టాక్ ఉందో తెలియక అనవసరంగా సమయం, ఖర్చు వ ృథా అయ్యేదని తెలిపారు. అయితే ప్రస్తుతం యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఇంటి దగ్గర నుంచే జిల్లా వ్యాప్తంగా ఏ మండలంలో, ఏ డీలర్ షాపు లేదా ఏ సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉందో స్పష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. తమకు సమీపంలోని సొసైటీ లేదా డీలర్ షాపులో యూరియాను ముందుగానే బుక్ చేసుకోవడంతో సరైన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పొందగలుగుతున్నారని చెప్పారు. ఈ విధానం వల్ల రైతులకు పారదర్శకత పెరిగిందని, యూరియా పంపిణీలో అక్రమాలు తగ్గాయని, సమయం వ ృథా కాకుండా వ్యవసాయ పనులు సకాలంలో పూర్తి చేసుకునే వెసులుబాటు కలిగిందని ఆమె పేర్కొన్నారు. యూరియా కొరత లేదా ఇతర సమస్యలు ఎదురైతే రైతులు నేరుగా హెల్ప్‌లైన్ నెంబర్ 75699 42652కు ఫోన్ చేసి తమ సమస్యలను నమోదు చేయవచ్చని తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, టెక్నికల్ ఏవో అనిత, మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, ఏఈఓ పద్మ, సహకార సంఘ సీఈవో నబీయుద్దీన్తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. యూరియా బుకింగ్ యాప్‌ను మరింత విస్తృతంగా అమలు చేసి అన్ని రైతులకు లాభం చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను పంపిణీ చేసిన పోచారం

**బాన్సువాడ డిసెంబర్ 31(సమయం న్యూస్) :** బాన్సువాడ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 78 మంది లబ్ధిదారులకు రూ. 78,09,048 చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రుద్రూర్ మండలంలో 31 మంది కల్యాణలక్ష్మి, 20 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులకు మొత్తం 51 మందికి రూ. 51,05,916 చెక్కులను అందజేశారు. అదేవిధంగా రుద్రూర్ మండలంలోని చిక్కడ పల్లి గ్రామంలో 17 మందికి, రాయకూర్ గ్రామంలో 13 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అలాగే చందూర్ మండలంలో 25 మంది కల్యాణలక్ష్మి, ఇద్దరు షాదీ ముబారక్ లబ్ధిదారులకు మొత్తం 27 మందికి రూ. 27,03,132 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ పథకాల ద్వారా పేద కుటుంబాల్లో ఆర్థిక భద్రత పెరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతున్నాయనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమని అన్నారు. యువతుల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఎంతో ఉపకరిస్తున్నాయని పేర్కొన్నారు. పేద కుటుంబాల భారం తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు సొంత గూడు కలగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదల అభ్యున్నతికి నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని మరింత పెంచుతున్నాయని అభిప్రాయపడ్డారు. మహిళల జీవితాల్లో ఈ పథకాలు సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మరియు చందూర్ మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది


### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల డిసెంబర్ 31( సమయం న్యూస్) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల పద్మనాయక కళ్యాణమండపం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో పాటు మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పేదింటి ఆడపిల్ల పెళ్లికి ప్రభుత్వం కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ ద్వారా నగదు అందజేస్తుందని తెలిపారు. మంచిర్యాల మండలానికి చెందిన 95 మంది, హాజీపూర్ మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపారాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యా స్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక వ్యాపార రంగాలలో ప్రోత్సహిస్తూ పెట్రోల్ బంకులు, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మంచిర్యాల, హాజీపూర్ మండల తహసిల్దార్లు రఫతుల్లా, శ్రీనివాస్ రావు దేశ్ పాండే, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## "జూమ్ సమావేశం ద్వారా నూతన సంవత్సర వేడుకల బందోబస్తును సమీక్షించి,

### పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ " -జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ




**వికారాబాద్, డిసెంబర్,31(సమయం న్యూస్) :** జిల్లా ఎస్పీ స్నేహ మెహా నేడు జిల్లా అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి నూతన సంబత్సర వేడుకల బందోబస్తుపై కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీస్ అధికారులు వేడుకల సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్య కూడళ్లలో డంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. బహిరంగ మద్యపానం, అతివేగం, అనుమతి లేని డిజేలు మరియు అసభ్య ప్రవర్తనపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మహిళల రక్షణ కోసం "షీ"-టీమ్స్‌ను, బైక్ రేసింగ్‌ల నివారణకు పెట్రోలింగ్ బృం దాలను రంగంలోకి దించినట్లు తెలిపారు. రిసార్ట్ ్స నిర్వాహకులు అతిథుల వివరాలను రికార్డు చేయాలని, నిర్దేశించిన సమయం దాటిన తర్వాత వేడుకలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ తెలిపిన సమయం వరకే వైన్ షాప్ లు ,బార్లు తెరచి ఉంచాలని అదే విధంగా మద్యం అనుమతి తీసుకున్న రిసార్ట్ ్స, ఫార్మ్ హౌస్ లలో కూడా ప్రభుత్వ నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ తెలిపినారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి క్రమశిక్షణతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ముందుగానే జిల్లా ప్రజలు, జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...


### బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం డిసెంబర్31( సమయం న్యూస్).:** జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# 2026లో భారత జట్టు చాలా బిజీ షెడ్యూల్

భారత పురుషుల క్రికెట్ జట్టు షెడ్యూల్ 2026లో చాలా బిజీగా ఉండబోతోంది. వచ్చే ఏడాది క్యాలెండర్‌లో ప్రతిష్టాత్మక టోర్నీలు ఆడనున్న టీమ్ఇండియాకు కీలకం కానుంది. ఒకవైపు, భారత్ ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. మరోవైపు, ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సంపాదించుకోవడం ఇప్పుడు భారత జట్టు ముందున్న అతిపెద్ద సవాల్ మారింది. ముఖ్యంగా సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయం భారత టెస్ట్ చరిత్రలోనే ఘోరమైన ఓటమిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో 2026లో జరిగే టెస్ట్ సిరీస్‌లు భారత జట్టుకు పరీక్షగా మారనున్నాయి. అఫ్గానిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనల్లో టెస్టులు ఆడనుంది. ఈ క్రమంలో భారత్ తిరిగి ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో తన స్థానం నిలబెట్టుకోగలదా? వైట్‌బాల్ క్రికెట్‌లో 2025లో భారత్ ఆధిపత్యం చలాయించింది. చాంపియన్స్ ట్రోఫీ విజయంతో పాటు, టీ20లో నెంబర్ 1 జట్టుగా భారత్ నిలిచింది. నూతన సంవత్సర ఆరంభంలోనే న్యూజిలాండ్‌తో భారత్ వన్డేలు, టీ20 సిరీస్‌లను ఆడనుంది. ఈ పర్యటనలో మొత్తం 3 వన్డేలు, 5 టీ20లు జరుగుతాయి. భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరుగుతుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ తన లీగ్ మ్యాచ్‌లను కింది తేదీల్లో ఆడనుంది. వచ్చే ఏడాది టీమ్ ఇండియా దాదాపు 5 టెస్టులు, 18 వన్డేలు, 20 పైగా టీ20లు (ఆసియా క్రీడలు, వరల్డ్ కప్‌తో కలిపి) ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. వీరిద్దరు టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినందున వన్డేల్లోనే ఆడతారు. కాబట్టి 2026లో ఈ ఇద్దరు లెజెండ్స్ 12 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మైదానంలో అడుగుపెట్టనున్నారు. అయితే 2026లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. 2026వ సంవత్సరంలో భారత మహిళల క్రికెట్ జట్టు ఫుల్ బిజీగా ఉండనుంది. భారత మహిళల జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో అన్ని ఫార్మాట్లలో మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ప్రపంచకప్ ముగిసిన వెంటనే, భారత్, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఒక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. జూలై 10న ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగే 20వ ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు పాల్గొంటుంది. గత ఎడిషన్‌లో గెలిచిన స్వర పతకాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా టీమ్ఇండియా బరిలోకి దిగుతుంది.







## సూర్యకుమార్ ఫ్రెండ్లీగానే మెసేజ్‌లు చేసేవాడు

### స్పష్టం చేసిన బాలీవుడ్ నటి ఖుషీ ముఖర్జీ


టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో తనకు ఎలాంటి సంబంధాలు లేవని, ఫ్రెండ్లీగానే మెసేజ్‌లు చేసేవాడని బాలీవుడ్ నటి ఖుషి ముఖర్జీ స్పష్టం చేసింది. ఓ ఇంటర్వ్యూలో సూర్య తనకు తరుచూ మెసేజ్‌లు చేసేవాడని ఆమె చెప్పిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ వ్యాఖ్యలను తప్పుడుగా అర్థం చేసుకున్న కొందరు నెటిజన్లు.. సూర్య మామూలోడు కాదంటూ కామెంట్ చేశారు. మరికొందరు మాత్రం పబ్లిసిటీ స్టంట్ అంటూ ఖుషీ ముఖర్జిపై విమర్శలు గుప్పించారు. దాంతో తన వ్యాఖ్యలపై ఖుషి ముఖర్జి వివరణ ఇచ్చుకుంది. 'మా మధ్య ఏమీ లేదు. మేం జస్ట్ స్నేహితులం మాత్రమే. ఆ సమయంలో తాను ఒక మ్యాచ్‌లో ఓటమి పాలయ్యాడు. అతని ఓటమి నన్ను ఎంతో బాధించింది. అప్పుడే మెసేజ్‌లు చేసుకున్నాం. అంతకుమించి మా మధ్య ఏం లేదు. అతను నాకు మంచి స్నేహితుడు మాత్రమే.'అని ఖుషి ముఖర్జి స్పష్టం చేసింది. ఓ ఇంటర్వ్యూలో ఏ క్రికెటర్‌తోనైనా డేటింగ్ చేయాలనుకుంటున్నారా? అని ఒక మీడియా ఈవెంట్‌లో ఖుషీ ముఖర్జీకి ప్రశ్న ఎదురైంది. 'చాలా మంది క్రికెటర్లు నా వెంటపడ్డారు. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ఒకరు. నేను ఏ క్రికెటర్‌తో డేటింగ్ చేయాలని అనుకోవడం లేదు. అయితే సూర్యకుమార్ యాదవ్ గతంలో నాకు తరచూ మెసేజ్‌లు చేసేవాడు. ఇప్పుడు మేం కాంటాక్ట్‌లో లేము. నన్ను ఎవరితోనూ లింక్ చేసి మాట్లాడటం నాకు నచ్చదు.'అని ఖుషీ ముఖర్జి మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయి. కోల్‌కతాకు చెందిన ఖుషీ ముఖర్జీ దక్షిణాది సినిమాలతో పాటు హిందీ బుల్లితెరపై కూడా సుపరిచితురాలే. 2013లో 'అంజల్ తురై' అనే తమిళ చిత్రంతో కెరీర్ ప్రారంభించారు. తెలుగులో 'దొంగ ప్రేమ', 'హార్ట్ ఎటాక్' వంటి చిత్రాల్లో నటించారు. ఎం టీవీ 'స్ప్లిట్స్‌విల్లా 10', 'లవ్ స్కూల్ 3' వంటి షోల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.'బాల్వీర్ రిటర్న్స్'లో జ్వాలా పరిగా, 'కహత్ హనుమాన్ జై శ్రీరామ్' వంటి పౌరాణిక సీరియల్స్‌లోనూ నటించారు. ఖుషీ ముఖర్జీ తరచుగా తన బోల్డ్ ఫ్యాషన్, వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తుంటారు. అయితే ఈ వ్యాఖ్యలపై సూర్యకుమార్ యాదవ్ వైపు నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు.

## మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇచ్చేనా..!




టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇవ్వనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. న్యూజిలాండ్‌తో జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌లో షమీ బరిలోకి దిగుతాడని ప్రచారం జరుగుతోంది. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా ఆడుతున్న మహమ్మద్ షమీ పునరాగమనం కోసం తీవ్రంగా కష్టపడుతున్నాడు. అతని దేశవాళీ ప్రదర్శనతను బీసీసీఐ నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. సీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో చివరిసారిగా భారత్ జట్టు తరఫున ఆడిన షమీ.. మళ్లీ అవకాశం అందుకోలేకపోయాడు. ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం గాయంతో అతను జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేసినా.. కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనతో సెలెక్టర్లు షమీని పట్టించుకోలేదు. భారత సెలెక్టర్ల తీరుపై షమీ కూడా అసహనం వ్యక్తం చేశాడు. తనకు సెలెక్టర్ల నుంచి ఎలాంటి సమాచారం లేదని చెప్పాడు. రిటైర్మెంట్ అంటూ వచ్చిన వార్తలను కూడా ఖండించాడు. విజయ్ హజారే ట్రోఫీ షమీ అదుతే ప్రదర్శన కనబరుస్తున్నాడు. బెంగాల్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడిన షమీ 6 వికెట్లు పడగొట్టాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 16 వికెట్లు తీసాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టులో షమీకి చోటు దక్కలేదు. అయితే న్యూజిలాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కోసం సెలెక్టర్లు ఇంకా భారత జట్టును ప్రకటించలేదు. మరో రెండు రోజుల్లో ఈ జట్టును ప్రకటించనున్నారు. టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో బుమ్రాకు వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. ఈ క్రమంలోనే షమీని వన్డే టీమ్‌లోకి తీసుకోవాలనే ఆలోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు తెలుస్తోంది. 'మహమ్మద్ షమీ ఎంపిక గురించి చర్చ జరుగుతుంది. అతని నైపుణ్యంపై ఎలాంటి సందేహం లేదు. కానీ అతని ఫిట్‌నెస్ గురించే ఆందోళన. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు అతను ఎంపిక కావచ్చు. అలాగే వన్డే ప్రపంచకప్ 2027లో కూడా అతను ఆడే అవకాశాన్ని కొట్టిపారేయలేం.'అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. వన్డే ప్రపంచకప్ 2023లో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్ తర్వాత అతను ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో సెలెక్టర్లు పట్టించుకోలేదు. టీ20ల్లో ఈ ఏడాది ఫిబ్రవరి ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరిసారిగా బరిలోకి దిగాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తరహాలో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగి వరల్డ్ కప్ ఆడాలని షమీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## క్రిస్ లిన్ సిక్సర్ల కింగ్ విధ్వంసం..




ఆస్ట్రేలియా విధ్వంసక బ్యాటర్ క్రిస్ లిన్ బిగ్ బాష్ లీగ్‌లో తన ప్రతాపాన్ని మరోసారి చూపించాడు. 2025 సంవత్సరం ముగింపు వేళ ఆస్ట్రేలియా గడ్డపై సిక్సర్ల సునామీ స ృష్టించి అభిమానులకు అదిరిపోయే విందును అందించాడు. బ్రిస్బేన్ హీట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ తరఫున బరిలోకి దిగిన లిన్.. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ తన జట్టుకు భారీ విజయాన్ని అందించాడు. కేవలం మ్యాచ్ గెలవడమే కాదు, ఈ క్రమంలో ఎవరికీ సాధ్యం కాని ఒక అరుదైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ కెప్టెన్ మాథ్యూ షార్ట్ పరుగులు చేయడానికి తడబడగా, క్రిస్ లిన్ మాత్రం క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే బంతిని బౌండరీల అవతలికి పంపడం మొదలుపెట్టాడు. కేవలం 41 బంతుల్లో 79 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 6 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన లిన్ ధాటికి, 122 పరుగుల లక్ష్యాన్ని అడిలైడ్ జట్టు మరో 35 బంతులు మిగిలి ఉండగానే అలవోకగా ఛేదించింది. నాలుగో ఓవర్లో మిడ్ వికెట్ మీదుగా లిన్ బాదిన సిక్సర్ స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మెరుపు ఇన్నింగ్స్ ద్వారా క్రిస్ లిన్ బిగ్ బాష్ లీగ్‌లో 4000 పరుగుల మైలురాయిని చేరుకున్న తొలి ఆటగాడిగా చరిత్ర స ృష్టించాడు. ఇప్పటివరకు 131 మ్యాచ్‌ల్లో 4065 పరుగులు చేసిన లిన్, ఈ లీగ్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఇందులో ఒక సెంచరీ, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా, బీబీఎల్ చరిత్రలో 200 కంటే ఎక్కువ సిక్సర్లు (226) కొట్టిన ఏకైక ఆటగాడు కూడా ఇతనే. 151 సిక్సర్లతో గ్లెన్ మాక్స్‌వెల్ రెండో స్థానంలో ఉన్నాడంటే, లిన్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. లిన్ గతంలో ఐపీఎల్‌లో కూడా 42 మ్యాచ్‌ల్లో 1329 పరుగులు చేసి సత్తా చాటాడు. లీగ్ క్రికెట్‌లో ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, క్రిస్ లిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మాత్రం ఆ స్థాయిలో రాణించలేకపోయాడు. ఆస్ట్రేలియా తరఫున 18 టీ20లు ఆడి కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. అలాగే 4 వన్డేల్లో 75 పరుగులు చేశాడు. గాయాలు, నిలకడలేమి కారణంగా జాతీయ జట్టులో ఎక్కువ కాలం ఉండలేకపోయినప్పటికీ, టీ20 ఫ్రాంచైజీ లీగ్స్‌లో మాత్రం లిన్ ఇప్పటికీ మోస్ట్ వాంటెడ్ బ్యాటర్ గానే కొనసాగుతున్నాడు.




## రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసం..

విజయ్ హజారే ట్రోఫీలో మహారాష్ట్ర కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో అదుతేమైన సెంచరీతో చెలరేగిపోయాడు. ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో విపత్కర పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన రుతురాజ్, బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కేవలం మ్యాచ్ గెలవడమే కాదు, ఈ సెంచరీతో టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ స్థానానికి గట్టి పోటీని ఇస్తూ సెలెక్టర్లకు స్పష్టమైన సంకేతాలు పంపాడు. జైపూర్‌లో జరిగిన ఈ పోరులో మహారాష్ట్ర జట్టుకు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. కేవలం 50 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 113 బంతుల్లో 124 పరుగులు చేసి జట్టు స్కోరును 331 పరుగులకు చేర్చాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. గైక్వాడ్ తో పాటు సత్యజీత్ బచ్చవ్ (56), రామక ృష ఘోష్ (47) కూడా రాణించడంతో మహారాష్ట్ర భారీ స్కోరు సాధించింది. 332 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఉత్తరాఖండ్ ఏ దశలోనూ మహారాష్ట్ర బౌలర్లకు పోటీ ఇవ్వలేకపోయింది. సౌరభ్ రావత్ (56) మినహా మిగిలిన బ్యాటర్లంతా విఫలమవడంతో ఆ జట్టు 202 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫలితంగా మహారాష్ట్ర 129 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బౌలింగ్‌లో రాజ్‌వర్ధన్ హంగర్గేకర్, సత్యజీత్ బచ్చవ్ తలో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ సెంచరీ ఇప్పుడు టీమిండియాలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా రుతురాజ్ ఓపెనర్ అయినప్పటికీ, ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో వచ్చి సెంచరీ బాదాడు. భారత వన్డే జట్టులో నంబర్-4 స్థానంలో శ్రేయస్ అయ్యర్ ఆడుతుంటాడు. ప్రస్తుతం అయ్యర్ గాయంతో జట్టుకు దూరంగా ఉండటంతో, అతని స్థానంలో గైక్వాడ్ పాగా వేసేలా కనిపిస్తున్నాడు. ఇటీవలే సౌతాఫ్రికాపై తన తొలి అంతర్జాతీయ వన్డే సెంచరీని నమోదు చేసిన రుతురాజ్, ఇప్పుడు న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు మళ్ళీ సెంచరీతో మెరవడం విశేషం. గైక్వాడ్ ఇలాగే రాణిస్తే అయ్యర్ తిరిగి జట్టులోకి రావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పాకిస్తాన్ క్రికెటర్లకు చేదు అనుభవం..

2007లో జరిగిన తొలి టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోయింది. 2 ఏళ్ల తర్వాత పాక్ జట్టు ఎలాగైనా కప్ కొట్టాలని మరోసారి ఫైనల్ చేరింది. పాకిస్థాన్ జట్టు 2009 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించి చరిత్ర స ృష్టించింది. పాకిస్థాన్ తొలిసారి టీ2 ఛాంపియన్‌గా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్ నెగ్గిన రెండో జట్టుగా నిలిచింది. అయితే, ఆ తర్వాత పొట్టి ప్రపంచ విజేత జట్టు మోసపోయిందనే విషయం మీకు తెలుసా.. తమకు జరిగిన మోసం గురించి పాక్ మాజీ క్రికెటర్ సయీద్ అజ్మల్ తాజాగా వెల్లడించారు. సయీద్ అజ్మల్ఒ క మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2009 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత పాకిస్థాన్ అప్పటి ప్రధాని విజేత పాకిస్తాన్ జట్టులోని ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారట. కానీ ఆ చెక్కులు బౌన్స్ అవ్వడంతో పాక్ ప్లేయర్లు ఎవరికీ ఒక్క రూపాయి కూడా దక్కలేదని సంచలన విషయాన్ని వెల్లడించాడు. ఒక పాకిస్థానీ యూట్యూబ్ ఛానెల్‌లో అతిథిగా పాల్గొన్న సయీద్ అజ్మల్ పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచాక తమకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించాడు. "మేము 2009 టీ20 వరల్డ్ కప్ గెలిచి పాక్ తిరిగి వచ్చినప్పుడు, మాకు డబ్బు రాలేదు. ఎందుకంటే మేము ఆ తర్వాత శ్రీలంకలో పర్యటించాం. పాకిస్థాన్ అప్పటి ప్రధాని మమ్మల్ని ఆహ్వానించి, ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారు. ఆ రోజుల్లో అది చాలా పెద్ద మొత్తం అని అంతా సంతోషించాము. కానీ ఆ చెక్కులు బౌన్స్ అయ్యాయి" అని అజ్మల్ తెలిపాడు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవుతాయని అజ్మల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ చూసుకుంటారని ఆటగాళ్లకు చెప్పారు. కానీ ఈ బాధ్యతను ప్రధానియే చూసుకుంటారని ఛైర్మన్ చేతులు దులుపుకున్నారని అజ్మల్ వెల్లడించాడు. పాకిస్థాన్ క్రికెటర్లకు ఐసిసి నుండి వచ్చిన డబ్బు మాత్రమే దక్కిందని తెలిపాడు. 2009 తర్వాత పాకిస్థాన్ మళ్లీ T20 వరల్డ్ కప్ టైటిల్ గెలవలేదు. ముఖ్యంగా పాకిస్తాన్ లో శ్రీలంక క్రికెటర్లపై దాడి ఘటన తరువాత దశాబ్దానికి పైగా ఆ దేశంలో ఏ జట్టు పర్యటించలేదు. దాంతో పాక్ క్రికెట్ పూర్వ వైభవం కోల్పోయింది. అయితే, 2022లో ఫైనల్ చేరుకుంది. 2022 ఫైనల్లో ఇంగ్లాండ్ చేతిలో పాక్ 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.

# టాక్సిక్ మూవీలో గంగగా నయనతార

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్‌ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ కనిపించారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లు ఉన్నట్లు మొదటినుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్‌లను వరుసగా విడుదల చేసింది. కియారా ఆడ్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.



# హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదు

## రాజాసాబ్ మొదటి సినిమా అన్న మారుతి

ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్ మీద హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదని రాజాసాబ్ డైరెక్టర్ మారుతి అన్నారు. రాజాసాబ్ మొదటి చిత్రం అవుతుంది. కథ రాయడానికి సంవత్సరం పట్టింది. ఏడాదిన్నర పాటు మేకింగ్.. పోస్ట్‌ప్రొడక్షన్‌కు కూడా 7 నెలలు పట్టింది. మొత్తం సినిమా నాలుగు గంటలకు పైగా వచ్చిందని మారుతి తెలిపారు. ది రాజాసాబ్' కథను చెప్పడానికి ప్రభాస్ దగ్గరకు వెళ్లినప్పుడు ఆయన 'ఆదిపురుష్' సెట్‌లో రాముడి గెటప్‌లో ఉన్నారు. వినోదాత్మక కథ ఉంటే చెప్పమన్నారు. హారర్ కామెడీ కథ ఉందని చెప్పా. ఆయన వెంటనే ఓకే అన్నారు. ఆయన ఓకే చెప్పిన తర్వాత నేను స్టోరీలో మార్పులు చేసి ఫాంటసీ ఎలిమెంట్స్ యాడ్ చేశానన్నారు. ఇటీవల జరిగిన 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మారుతి భావోద్వేగానికి గురైన విషయం తెలిసిందే. ప్రభాస్ గురించి చెబుతూ.. 'మీరు ఎదురుగా ఉంటే నా వల్ల కాదు..' అంటూ ఆయన భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే ప్రభాస్ వేదిక పైకి వచ్చి మారుతిని ఓదార్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరలైంది. తాజాగా మారుతి ఓ ఇంటర్వ్యూలో దాని గురించి మాట్లాడారు. నేను ఆ సమయంలో ప్రభాస్ వేదిక పైకి వస్తారని అనుకోలేదు. నేను ఎమోషనల్ కాగానే ఆయన స్టేజ్ పైకి వచ్చి వెనకనుంచి హగ్ చేసుకున్నారు. వెంటనే 'సారీ డార్లింగ్' అని చెప్పా. 'ఫర్వాలేదు. ఈ కన్నీరు హృదయంలో నుంచి వచ్చేవి. నువ్వు ఎమోషనల్ అవుతావని ముందే ఊహించాను. నేను స్టేజ్ పైకి ఆలస్యంగా వచ్చాను. ముందే రావాల్సింది' అని ప్రభాస్ అన్నారు. ఎంత కంట్రోల్ చేసుకున్నా ఎమోషన్ ఆగలేదని మారుతి తెలిపారు.



# నువ్వు నాకు నచ్చావ్.. నేడు రీరిలీజ్

'కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీస్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం' అన్నారు.త్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు' అన్నారు.



# శివాజీని అందుకే ఆపలేదు: నవదీప్

'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆయన మాట్లాడేసమయంలో నవదీప్ కూడా స్టేజ్‌పై ఉన్నారు. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా చిత్రబృందం విద్యార్థులతో చిట్‌చాట్ నిర్వహించింది. 'శివాజీ మాట్లాడుతున్నప్పుడు మీరెందుకు ఆపలేదు' అనే ప్రశ్నకు నవదీప్ సమాధానమిచ్చారు. ఎవరైనా వేదికపై మాట్లాడేసమయంలో ఆపడం భావ్యం కాదన్నారు. శివాజీ చాలా సీనియర్ అని చెప్పారు.



# డెబ్యూ ప్రాజెక్టుతో రిస్క్ చేస్తున్న హీరోయిన్

బాలీవుడ్ హీరో టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలయికలో ఓ యాక్షన్ పాక్డ్ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే వీరిదరి ట్రాక్ రికార్డు గత కొన్ని సినిమాలుగా ఏమంత బాలేదు. బాఘీ4, బడే మియా చోటే మియా, గణపత్ లాంటి సినిమాలు ఫ్లాపైన తర్వాత టైగర్ ష్రాఫ్ మార్కెట్ బాగా డల్ అయింది. అందుకే ఈ సినిమాతో అయినా టైగర్ ష్రాఫ్ కెరీర్ లో కంబ్యాక్ ఇస్తారా లేదా అని అందరూ అనుమానపడుతున్నారు. ఇక మిలాప్ జవేరి కూడా ఈ మధ్య ఫ్లాపుల్లోనే ఉన్నారు. మస్తీ4 సినిమా ఫ్లాప్ గా నిలవగా, ఏక్ దీవానే కీ దీవానియత్ సినిమాతో ఓ మోస్తరు సక్సెస్ దక్కినప్పటికీ, సినిమాను చూసిన చాలా మంది ఆడియన్స్ దాన్ని క్రింజ్ అంటూ ట్రోల్ చేశారు. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టు ఇప్పుడు బాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. ఇక మిలాప్ జవేరి కూడా ఈ మధ్య ఫ్లాపుల్లోనే ఉన్నారు. మస్తీ4 సినిమా ఫ్లాప్ గా నిలవగా, ఏక్ దీవానే కీ దీవానియత్ సినిమాతో ఓ మోస్తరు సక్సెస్ దక్కినప్పటికీ, సినిమాను చూసిన చాలా మంది ఆడియన్స్ దాన్ని క్రింజ్ అంటూ ట్రోల్ చేశారు. అలాంటి వారిద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టు ఇప్పుడు బాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇలాంటి సినిమాతో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి బాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇవ్వనున్నారు. కృతి ఇప్పటికే తెలుగు, తమిళ భాషల్లో పలు సినిమాలు చేయగా, ఇప్పుడు బాలీవుడ్ లోకి వెళ్తున్నారు. గతంలో కృతి హృతిక్ రోషన్ సూపర్30 లో నటించినప్పటికీ అందులో కృతి లీడ్ రోల్ చేయలేదు. అందుకే కృతి ఈ సినిమాతోనే బాలీవుడ్ డెబ్యూ చేయనుందని అందరూ భావిస్తున్నారు. అయితే ఈ విషయంలో కృతి డెసిషన్ కరెక్ట్ కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. టైగర్ ష్రాఫ్, మిలాప్ జవేరి కలిసి తీస్తున్న సినిమా ద్వారా కృతి డెబ్యూ జరిగితే అది తన ఫ్యూచర్ ఛాన్సులకు హాని కలిగిస్తుందని అనుకుంటున్నారు. పైగా ఇప్పటివరకు టైగర్ ష్రాఫ్ తో కలిసి డెబ్యూ చేసిన హీరోయిన్ల ట్రాక్ రికార్డు చూసుకుంటే, కృతి రిస్క్ తీసుకుంటున్నట్టే అనిపిస్తోంది. ఓ వైపు టైగర్ ష్రాఫ్, మరోవైపు మిలాప్ జవేరి ఇద్దరూ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న టైమ్ లో, కృతి ఈ మూవీతో కాకుండా కాస్త వెయిట్ చేసి ఏదైనా మంచి సినిమాతో డెబ్యూ జరిగితే బావుండేదని అందరూ అభిప్రాయపడుతున్నారు. కానీ కొందరు మాత్రం కృతినే టైగర్ ష్రాఫ్ యొక్క ఫ్లాప్స్ స్ట్రీక్ కు ఫుల్ స్టాప్ పెట్టి, అతనికి లక్కీ హీరోయిన్ గా మారుతుందేమో అని ఆశ పడుతున్నారు.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# 18 నెలల్లో 13 శాతం..

## 'పోలవరం' పనులు పూర్తి చేశాం

- నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేశాం.
- జనవరి మొదటి వారంలో వెలిగొండ పనులను పరిశీలిచనున్న సిఎం.
- జలవనరుల శాఖ సమీక్ష లో మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**

పోలవరం పనుల పురోగతిని కళ్ళుండి చూడలేని కబోదిలా వైఎస్ఆర్సిపి పార్టీ తయారైందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దుయ్యబట్టారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్సీపి కరపత్రిక సాక్షిలో పోలవరం పనుల పురోగతిపై విమర్శలు చేయడం దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. ఐదేళ్ళు అధికారం ఇస్తే 2 శాతం పనులు మాత్రమే చేయగలిగారని, అలాంటప్పుడు, ఆపార్టీ పోలవరం పనుల గురించి మాట్లాడటం, విమర్శలు చేయడం విడ్డూరం కాకపోతే మరి ఏమిటన్నారు. 2014 -19 హాయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోలవరం పనులు72 శాతం పూర్తయిన విషయాన్ని మంత్రి రామానాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే 13 శాతం పూర్తి చేయగలిగామన్నారు. మొత్తంగా చూస్తే పోలవరం ప్రాజెక్టు పనులు 87 శాతం పూర్తి అయినట్లు మంత్రి వివరించారు. పోలవరం పనులు పరుగులు పెడుతున్న విషయాన్ని ఆయన వివరించారు. 2027 సంవత్సరం చివరికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష పర్యవేక్షణ, శ్రద్ధాసక్తులతో ఈ ప్రాజెక్టు నిర్దేశిత గడువు కంటే ముందుగా, అంటే 2027 గోదావరి పుష్కరాలు నాటికి పూర్తిచేయాలని ఆయన సూచించినట్లు చెప్పారు. వాస్తవాలు ఇలా ఉండగా, పోలవరం ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, అసలు పూర్తవుతుందో లేదో చెప్పలేమని అసెంబ్లీ సాక్షిగా చేతులెత్తేసిన వైయస్సార్సీపి ప్రభుత్వం హయాంలోని ఇరిగేషన్ మంత్రులు, సాక్షాత్తు నాటి ముఖ్యమంత్రి జగన్ ఈరోజు మాట్లాడటానికి అనర్హులన్నారు. నాడు కేంద్రం రియంబర్స్ చేసిన 3,000 కోట్ల నిధులను మళ్లించేసి, పోలవరాన్ని ముంచేసిన ఘనుడు జగన్ అని హేళన చేశారు. జగన్ విధ్వంసం చేసిన డయాఫ్రమ్ వాల్ స్థానే నిర్మిస్తున్న కొత్త డయాఫ్రం వాల్ 1032 మీటర్లు, అంటే 83% నేటికీ పూర్తి చేయగలిగామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సరంలోనే నిర్వాసితులకు ఏడాదిలోనే 1894 కోట్లు విడుదల చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి 2026 లో అనకాపల్లి వరకు నీరు ఇవ్వబోతున్నట్లు నిమ్మల చెప్పారు. అలాగే రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతిని ఆయన వివరించారు. 2026 సీజన్ మొదలయ్యే నాటికి వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసే లక్ష్యంతో తమ శాఖ పనిచేస్తుందన్నారు. జనవరి మొదటి వారంలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును సందర్శిస్తారని ఆయన చెప్పారు. రూ456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులు చంద్రబాబు ప్రారంభిస్తారన్నారు. అలాగే రాయలసీమలోని హంద్రీనీవా, ఉత్తరాంధ్రలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టు లు నిర్ణీత కాల అవధిని నిర్ణయించుకుని పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి పాల్గొన్నారు.

# సహజ ప్రసవం ద్వారా 4.8 కేజీల శిశువు జననం

### అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్య బృందం ఘనత

- 4 గంటలపాటు శ్రమించడంతో తల్లీబిడ్డ క్షేమం
- ఇదే స్ఫూర్తిని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు

**అమరావతి, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**

అనకాపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రి అసాధారణ, అరుదైన ఘటనకు వేదికగా నిలిచింది. ఈ ఆసుపత్రిలో సూపర్ స్పెషాల్టీ సదుపాయాలు లేకున్నా వైద్యులు శ్రమతో కూడుకున్న ప్రసవాన్ని కూడా సహజంగా జరిపారు. దీంతో పండంటి మగ బిడ్డకు తల్లి జన్మనిచ్చింది. శిశువు బరువు 4.8 కేజీలు. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. ఈమెకు ఇది రెండో కాన్పు. వైద్య సిబ్బంది చొరవను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొత్త సంవత్సరంలోనూ కొనసాగించాలని సూచించారు.





### ఇదే ఆస్పత్రిలో రూపవతికి తొలి కాన్పు

పెందుర్తి ప్రాంతానికి చెందిన కె. రూపవతి (25) 9 నెలలు నిండడంతో నొప్పులతో మంగళవారం అర్ధరాత్రి జిల్లా ఆసుపత్రిలో చేరింది. ఈమెకు 8నెలలో నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా శిశువు బరువు 3 కేజీలుగా ఉన్నట్లు భావించారు. 9 నెలలు నిండిన అనంతరం శిశువు బరువు మరింత పెరిగినందున సిజేరియన్ లేదా సహజ ప్రసవం చేసేందుకు వైద్యులు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. రూపవతికి ఇదే ఆసుపత్రి లో తొలి ప్రసవం సహజ విధానంలో జరిగింది.

### భుజాలు బయటకు రావడంలో అవరోధం

శిశువు తల ముందుకు వచ్చినప్పటికీ భుజాలు రావడంలో సమస్య తలెత్తింది. శిశువు బరువుగా ఉన్నందున తల ముందుకు వచ్చినట్లు భుజాలు బయటకు వచ్చేందుకు సాధ్యపడలేదు. సిజేరియన్ తప్పదేమో అని అనుకున్నారు. అయితే.. 'వుడ్స్ కార్క్ స్క్రూ ' (మ్యాన్అవర్) విధానంలోని మెళుకువలను పాటించి, భుజాలు బయటకు వచ్చేలా వైద్యులు చేశారు. దీనివల్ల సిజేరియన్ కు బదులు సహజ ప్రసవం జరిగింది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. సెకండరీ ఆసుపత్రుల్లో ఇలాంటివి జరగడం చాలా అరుదు అని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు తెలిపారు. సుమారు 4 గంటలపాటు వైద్యులు డాక్టర్ సౌజన్య డాక్టర్ మానస (పీజీ థర్డ్ ఇయర్ స్టూడెంట్), స్టాఫ్ నర్సులు జగదీశ్వరి, జే.కుమారి, ఎఎన్ఎం సరస్వతి శ్రమించారని తెలిపారు.

### రిస్కు అధికంగా ఉన్నా..

ఒక్కోసారి బరువు అధికంగా ఉన్న శిశువులకు ఊపిరి తీసుకోవడం కష్టంకావొచ్చు. అలాగే తల్లికి బ్లీడింగ్ సమస్య ఎక్కువవుతుంది. ఇవికాకుండా పెర్నియల్ టియర్ (యోని చీలిక) వంటి తలెత్తే ఇతర సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకుని వైద్యులు తీసుకున్న జాగ్రత్తలవల్ల సహజ ప్రసవం సాధ్యమైంది. సాధారణంగా ఇలాంటి పద్ధతులు బోధనాసుపత్రులు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో జరుగుతుంటాయి. వీటికి భిన్నంగా అనకాపల్లి జిల్లా అసుపత్రిలో అసాధారణ రీతిలో సహజ ప్రసవం జరగడం విశేషం. అధిక బరువు కలిగిన శిశువులను మాక్రోసోమియా కేసుగా పరిగణిస్తారు. ప్రసవ సమయంలో తల్లికి, బిడ్డకు రిస్క్ ఎదురయ్యే ప్రమాదం ఉంది. సాధారణంగా వైద్యులు 4 కేజీలు లేదా 4. 5 కేజీలు అంతకంటే ఎక్కువ బరువు కలిగిన శిశువులకు సిజేరియన్ సెక్షన్ సూచించే అవకాశాలు ఎక్కువ. కానీ, వైద్యులు చూపిన చొరవతో సహజ ప్రసవం జరిగినందున శిశువు, తల్లి ఆరోగ్యంగా ఉన్నారు.

### సహజ ప్రసవాలు పెరగాలి:మంత్రి సత్యకుమార్ యాదవ్

నూతన సంవత్సరంలోనూ ఇటువంటి చొరవ ప్రభుత్వాసుపత్రుల్లో కొనసాగాలన్న ఆకాంక్షను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో నెలకు 400 వరకు ప్రసవాలు జరుగతుంటే అందులో 65% నుంచి 70% వరకు సహజ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. సహజ ప్రసవాల నిర్వహణకు వైద్యులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. " పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉండే ప్రభుత్వాసుపత్రులే ముఖ్యం. ఈ పరిస్థితుల్లో అనకాపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు చూపిన చొరవ రోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతోంది. అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలో డీఎన్బీ విధానంలో చదువుతున్న పీజీ విద్యార్థిని కూడా సహజ ప్రసవం జరిగేలా చేయడంలో శ్రద్ధ కనబరిచారు.. వైద్యులు, అధికారులకు అభినందనలు." అని మంత్రి శ్రీ సత్యకుమార్ పేర్కొన్నారు.




# పింఛన్ల పంపిణీ విజయవంతం

### అధికారులకు సీఎం చంద్రబాబు అభినందనలు

**అమరావతి, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**



రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రభుత్వ అధికారులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామస్థాయి ఉద్యోగులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పేద ప్రజల ఇళ్లల్లో సంతోషం నింపాలనే సదుద్దేశంతో, ప్రభుత్వం ఒక రోజు ముందుగానే పింఛన్లు అందించాలని నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని చక్కగా అమలు చేశారని సీఎం కొనియాడారు. 'ఎన్టీఆర్ భరోసా' ద్వారా ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ దృఢ సంకల్పమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేడు పింఛన్లు అందుకున్న లబ్ధిదారులందరికీ ఆయన 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిరిజన మహిళలకు పవన్ కళ్యాణ్ న్యూ ఇయర్ గిఫ్ట్

### అరకులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు



**అమరావతి, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**

సికిల్ సెల్ ఎనీమియా బాధితులైన గిరిజన మహిళలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అద్భుతమైన నూతన సంవత్సర కానుకను ప్రకటించారు. గిరిజన ప్రాంతాల్లోని మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనాన్ని నిర్మించనున్నారు. ఇటీవల 'అడవితల్లి బాట' కార్యక్రమంలో భాగంగా కురిడీ గ్రామంలో నిర్వహించిన 'మాటా-మంతి'లో ఓ గిరిజన మహిళ తన ఆవేదనను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సికిల్ సెల్ ఎనీమియా అనే జన్యుపరమైన సమస్య వల్ల గిరిజన మహిళలు గర్భస్రావాలు, రక్తహీనత వంటి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది గర్భిణుల ప్రాణాల మీదకు వస్తోందని వివరించారు. ఆనాడు ఆమెకు పరిష్కారం చూపుతానని పవన్ కళ్యాణ్ మాటిచ్చారు. ఆ మాటకు కట్టుబడి, పవన్ కళ్యాణ్ తన ప్రత్యేక చొరవతో, దాతల సహకారంతో ఈ బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వైద్య నిపుణులతో చర్చించిన అనంతరం, రక్తమార్పిడి ద్వారా ఈ వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చన్న సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. నిర్మాణం పూర్తయిన వెంటనే దీనిని అరకు ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానిస్తారు. ఇందులో రక్తం నిల్వ చేసుకునేందుకు అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయం అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 1,500 మంది సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు ఎంతో ఊరటనివ్వనుంది.

# వైద్యులు సమయపాలన పాటించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

**రామగుండం, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**




వైద్యులు విధిగా సమయపాలన పాటించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. బుధవారం ఆయన రామగుండం గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకావాలని, సమయపాలన విషయంలో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి వైద్య సేవలపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని స్పష్టం చేశారు. వార్డుల పరిశీలన: తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ యూనిట్, ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్‌లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు, రోగులకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, డాక్టర్లు కృపా బాయి, రాజు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంచిన అచ్చన్న



**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం అవ్వాతాతల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. నందిగాం మండలం దీనబంధుపురంలో గత వైకాపా ప్రభుత్వం తొమ్మిది మంది లబ్దిదారులకు అన్యాయంగా నిలిపివేసిన పింఛన్లను కోర్టు ఆదేశాల మేరకు తొలగించిన రోజు నుంచి ఇప్పటివరకు వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని లెక్కగట్టి రూ. 18 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్ల పంపిణీకే ఖర్చు పెట్టామన్నారు. పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తినిచ్చే కార్యక్రమమని పేర్కొన్నారు.

# ఏపీ ఐటీఐ, డీఎల్టీసీ స్టాఫ్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**కాంట్రాక్ట్ ఉద్యోగుల విరమణ వయస్సు పెంపుపై సీఎస్ సానుకూలత**

**రెగ్యులర్ ఉద్యోగుల ప్రమోషన్లపైనా హామీ**



**అమరావతి, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**

ఏపీ ప్రభుత్వ ఐటీఐ మరియు డీఎల్టీసీ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శ్రీ కే. విజయానంద్ గారు బుధవారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ఉద్యోగుల సమస్యలపై సీఎస్‌కు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును ప్రస్తుతం ఉన్న 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు పెంచాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రధాన కార్యదర్శి.. ఈ అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, శాఖలోని రెగ్యులర్ ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన అంశంపై కూడా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పుట్టగుంట రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తోట కృష్ణ కిషోర్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గొంది హరి ధర్మేంద్ర, కాంట్రాక్ట్ స్టాఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి. కిషోర్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు. సీఎస్ హామీలతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# ఫ్లెమింగో ఫెస్టివల్-2026ను వైభవంగా నిర్వహించాలి

**కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**జనవరి 10, 11 తేదీల్లో పక్షుల పండుగ**

**7 ప్రాంతాల్లో ఉత్సవాలు.. పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు**

**పండుగ వాతావరణంలో నిర్వహిస్తాం:**

**ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**





**సూళ్లూరుపేట, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**

జనవరి 10, 11 తేదీల్లో నిర్వహించనున్న 'ఫ్లెమింగో ఫెస్టివల్ ఉ 2026'ను అత్యంత ప్రజారంజకంగా, వినూత్నంగా నిర్వహించాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సూళ్లూరుపేటలోని టీవీఆర్‌ఆర్ కళ్యాణ మండపంలో ఫెస్టివల్ నిర్వహణపై ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మూడు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాన్ని, ఈసారి రెండు రోజుల పాటు జిల్లాలోని ఏడు ప్రధాన ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సూళ్లూరుపేట, నేలపట్టు, బీవీ పాలెం, అటకానితిప్ప, ఇరుకుం ఐలాండ్, శ్రీ సిటీ, ఉబ్బలమడుగు జలపాతం ప్రాంతాల్లో ఈ వేడుకలు జరగనున్నాయి. సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రధాన వేదిక ఉంటుందని, అక్కడ వివిధ స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక ఆకర్షణలు: జాతీయ, రాష్ట్ర స్థాయి పర్యాటకులను ఆకర్షించేలా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అడ్వెంచర్ ఈవెంట్స్, ఏరో స్పోర్ట్స్, హాట్ ఎయిర్ బెలూన్స్ ఏర్పాటు. బోటింగ్ సౌకర్యం, లైఫ్ జాకెట్ల లభ్యత. పర్యాటకుల కోసం ప్రత్యేక వ్యూ పాయింట్స్ ఏర్పాటు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రహదారుల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పండుగ వాతావరణంలో వేడుకలుఎమ్మెల్యే విజయశ్రీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ.. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పండుగ వాతావరణంలో నిర్వహిస్తామన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు, మీడియా సహకారంతో గతంలో లాగే ఈసారి కూడా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా నేలపట్టు, బీవీ పాలెం వద్ద ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మరియు జూ క్యూరేటర్ సెల్వం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా. రమణ ప్రసాద్, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీవోలు కిరణ్మయి, భాను ప్రకాష్ రెడ్డి, డీఎస్పీలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత బాబుదే

**మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



**విజయవాడ,డిసెంబర్31:** కూటమి సర్కార్ పాలనలో రాష్ట్రం చీకటి పాలన నుంచి పారదర్శక పాలన దిశగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాడు అన్ని రంగాల్లోనూ వెనుకబడిన రాష్ట్రాన్ని.. సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి గాడిలో పెట్టారని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ.. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం.. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పెట్టుబడులు, భారీ ప్రాజెక్టులతో పాటూ రూ.1.35 లక్షల కోట్లతో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటయ్యాయని గుర్తుచేశారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. అలాగే విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటు చేసుకున్నాయని దేవినేని పేర్కొన్నారు.

# అన్న క్యాంటీన్లో నాణ్యమైన, రుచికరమైన, శుభ్రమైన ఆహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**

ప్రజలకు అన్న క్యాంటీన్లో నాణ్యమైన, రుచికరమైన , శుభ్రమైన ఆహారం నిర్దేశిత పరిమాణంలో అందించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సూచించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలసి మిర్చి యార్డులోని అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్లో పరిసరాల శుభ్రతను, ఉదయం సరఫరా చేస్తున్న అల్పాహారంను పరిశీలించారు. రోజువారీగా అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసే వారి సంఖ్యను, నిర్వహణ, శుభ్రత పనులు తదితర వివరాలను క్యాంటీన్ మేనేజర్ ద్వారా తెలుసుకున్నారు. అల్పాహారం తీసుకుంటున్న పలువురు కార్మికులు, మిర్చి అమ్మకానికి తీసుకువచ్చిన రైతులతో, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాల డ్రైవర్ లతో జిల్లా కలెక్టర్ అన్న క్యాంటీన్లో సరఫరా చేస్తున్న ఆహార నాణ్యత పై అభిప్రాయాలను తెలుసుకున్నారు, వారు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా అల్పాహారంను భుజించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో నడుస్తున్న అన్నక్యాంటీన్లలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారంను అందించాలన్నారు. క్యాంటిన్లో భోజనశాల, భోజనాలు సరఫరా చేసే ప్రాంతాలు, క్యాంటీన్ ఆవరణ నిరంతరం శుభ్రపరుస్తూ ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. అన్నా క్యాంటీన్లో ఆహార సరఫరాతో పాటు, ఇతర మౌలిక సౌకర్యాల నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

**ఎన్‌టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ**

మిర్చి యార్డ్ సమీపంలోని సుబ్బారెడ్డి నగర్ లో జనవరి నెల ఎన్ టీ ఆర్ సామాజిక భద్రత పెన్షన్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పలువురు వృద్ధులు వితంతువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెన్షన్ దారుల జీవన విధానం, రేషన్ సరఫరా, ఆరోగ్య పరిస్థితిని, ప్రభుత్వం నుంచి అందుతున్న వైద్య సేవలు వివరాలను తెలుసుకున్నారు. పలువురు స్థానికులు ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు తదితర అంశాలపై తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం కెవిపి కాలనీలో నిర్మాణంలో ఉన్న సిమెంటు రోడ్డు ను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో రహదారుల ల నిర్మాణం పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు నిర్మాణ ప్రదేశంలో సైడ్ డ్రైన్లపై ఉన్న పైపులైన్లను పక్కకు మార్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఎంహెచ్ఓ డా. లక్ష్మీనారాయణ, ఉపాసెల్ పిఓ సింహాచలం, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏపీలో గణనీయంగా తగ్గిన నేరాలు

- సాంకేతికతతో పటిష్ఠ భద్రత
- 2025 హోం శాఖ వార్షిక విజయాలు విడుదల
- 6.17 శాతం తగ్గిన ఐపీసీ కేసులు.. జాతీయ సగటు కంటే మిన్నగా రికవరీ
- మహిళా భద్రత, సైబర్ నియంత్రణలో విశేష ఫలితాలు
- జైళ్లు, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణలో సమూల మార్పులు



**అమరావతి, డిసెంబర్ 31 (సమయం న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 2025లో హోం శాఖ గణనీయమైన విజయాలను నమోదు చేసింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూనే, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ పోలీస్, జైళ్లు, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ విభాగాలు సమర్థవంతంగా పనిచేశాయని ప్రభుత్వం వెల్లడించింది.

**నేరాల నియంత్రణ:**

మెరుగైన రిపోర్టింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ, 2025లో మొత్తం నేరాలు 6.17% తగ్గాయి. అల్లర్లు (-53.88%), ఎస్సీ/ఎస్టీలపై నేరాలు (-24.32%), మహిళలపై నేరాలు (-3.82%), పోక్సో (-11.4%), ఎన్‌డిపిఎస్ కేసులు (-7.9%) భారీగా తగ్గాయి. ఆస్తి నేరాల గుర్తింపు (56%), రికవరీ (55%) జాతీయ సగటు (33.8%) కంటే చాలా ఎక్కువగా నమోదైంది.

**మహిళా భద్రతకు పెద్దపీట:**

మహిళలపై నేరాలు, పోక్సో కేసుల్లో 126 జీవిత ఖైదులతో సహా మొత్తం 510 శిక్షలు ఖరారయ్యాయి. 'ఆపరేషన్ ట్రేస్' ద్వారా కేవలం నాలుగు నెలల్లోనే 1,262 మంది తప్పిపోయిన బాలికలు, 2,648 మంది మహిళలను గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా 14,625 సంస్థల్లో 12.95 లక్షల మంది బాలికలు, మహిళలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇచ్చారు.

**సాంకేతికత - నిఘా**

సీసీటీవీలు: రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1.4 లక్షల సీసీటీవీల విశ్లేషణ ద్వారా 2,514 కేసులను ఛేదించారు. డ్రోన్ నిఘా: 347 డ్రోన్‌లను వినియోగించి 6,993 కేసులను గుర్తించారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ -112 ప్రతిస్పందన సమయం 50% తగ్గి 15.53 నిమిషాలకు చేరుకుంది. ఇది జాతీయ ప్రమాణాల కంటే మెరుగ్గా ఉ ంది.

**సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిర్మూల%జ:**

సైబర్ ఎఫ్‌ఐఆర్‌లు 18.94% తగ్గాయి. బాధితులకు రూ. 3 కోట్లు తిరిగి ఇప్పించారు, రూ. 98 కోట్లు ఫ్రీజ్ చేశారు. ఏఎస్ఆర్ (%ూూా=%) జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించారు. రాష్ట్రవ్యాప్తంగా 99,836 కిలోల గంజాయిని ధ్వంసం చేసి, 9,478 మందిని అరెస్టు చేశారు.

**పోలీస్ సంక్షేమం:**

పోలీస్ సంక్షేమం కోసం రూ. 815 కోట్లు ఖర్చు చేశారు. స్టేట్ ఇంటెలిజెన్స్ సిబ్బందికి 30% ప్రోత్సాహకాన్ని పొడిగించారు. 6,015 మంది కానిస్టేబుళ్లను రిక్రూట్ చేయడంతో పాటు, స్టైపెండ్‌ను రూ. 12,000కు పెంచారు. సవరించిన 2025 మార్గదర్శకాల ప్రకారం 20 మంది జీవిత ఖైదీలను విడుదల చేశారు. 1981 నిబంధనల స్థానంలో నూతన పరోల్ నియమాలు-2024 తెచ్చారు. ఖైదీలు వారి కుటుంబాలతో మాట్లాడేందుకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి వచ్చింది. అమరావతిలో రూ. 200 కోట్లతో హై-సెక్యూరిటీ సెంట్రల్ జైలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

**అగ్నిమాపక శాఖ సేవలు:**

12,472 అగ్ని ప్రమాదాలు, 1,261 రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొని 576 మంది ప్రాణాలను, రూ. 1,168 కోట్ల ఆస్తిని కాపాడారు. మొంతా తుఫాను సమయంలో 350 మంది సిబ్బంది 99 మందిని రక్షించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద 10 రోజుల్లోనే ఫైర్ ఎన్‌ఓసీ (%చీూజ%) జారీ చేస్తున్నారు. పిడుగుపాటును 30-40 నిమిషాల ముందే గుర్తించే 'లైట్నింగ్ డిటెక్షన్ సిస్టమ్' అందుబాటులోకి తెచ్చారు. మొంతా, దిత్వా తుఫానుల సమయంలో ముందస్తు చర్యల వల్ల ప్రాణనష్టం నివారించారు. తీర ప్రాంత రక్షణకు రూ. 323 కోట్లు, కోత నివారణకు ఎన్‌డిఎంఏ కు ప్రతిపాదనలు పంపారు.

**ఇతర విభాగాలు**

71 సంస్థల భద్రత ద్వారా రూ. 231.38 కోట్ల ఆదాయం ఆర్జించింది. 19 మంది ఎస్సైలు, 245 మంది కానిస్టేబుళ్ల నియామకానికి అనుమతి లభించింది. 110 కేసుల్లో జీవిత ఖైదు శిక్షలు పడేలా వాదనలు వినిపించారు. 42 ఏపీపీ (%ూూా%) పోస్టుల భర్తీ ప్రక్రియ సాగుతోంది. పీఎంఎస్ఎస్ స్కాలర్‌షిప్‌లలో ఏపీ దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలిచి రక్షణ మంత్రి గుర్తింపు పొందింది. ఎక్స్-సర్వీస్‌మెన్ కార్పొరేషన్‌కు రూ. 10 కోట్లు కేటాయించారు.

# ఆలయాల్లో అపచారాలు జరిగితే ఉపేక్షించడం

**వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక**



**నెల్లూరు :** ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉ పేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వస్తువులు పెట్టిన విషయ-ంమై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించాం. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సింహాచలం అప్పన్న ప్రసాదంలో పురుగు రావడాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ఆలయ ప్రసాదం కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోను ఆదేశించామని అన్నారు.

# శివలింగం ధ్వంసం కేసులో పురోగతి

**నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**అమలాపురం :** ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కపాలేశ్వర స్వామి శివలింగం ధ్వంసం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే కేసును ఛేధించి.. నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసుపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మీడియాతో మాట్లాడుతూ.. ఆలయ ఉద్యోగులతో వివాదాలే శివలింగం ధ్వంసానికి కారణమని తెలిపారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయంలో శివలింగం ధ్వంసం కేసులో రామచంద్రపురం మండలం తోటపేటకు చెందిన శీలం శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఇంటి వద్ద ఆలయ ఉద్యోగులతో పంట కాలువ స్థలం వివాదం నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని వెల్లడించారు. ఆలయ పూజారి శివలింగానికి పూజ చేయడం చూసి రాత్రి ఒంటిగంట సమయంలో శ్రీనివాస్ శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. కేసు పూజారి మీదకు వెళుతుందని పక్కా ప్రణాళికతో నిందితుడు శివలింగాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. శ్రీనివాస్‌కు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసులకు ఎస్పీ రాహుల్ మీనా రివార్డులు అందజేశారు.